నేటిధాత్రి

నిఖార్సయిన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ మంగళవారం 07-09-2021 సంపుటి : 17 సంచిక : 132 పేజీలు : 10 రూ॥ 5.00

24 గంటల్లో 301 కరోనా కేసులు



2లో..

69 కోట్లు దాటిన టీకా సంఖ్య

2లో..

'చిటి'ంగితో బతుకు చిద్రం

- చీటీ వేస్తే ప్రాణాలు తీస్తారా?
- నడి రోడ్డుమీద తగలబెట్టేంత ధైర్యం ఎక్కడిది..?
- సమస్యలేమైనా ...కారణం చీటిదే కదా!
- జనం సొమ్ము చిట్‌ఫండ్‌లకు అంత అలుసైందా
- కడుపు కట్టుకొని కూడబెడ్తే కడుపు కాల్చుతారా..?
- జనం రూపాయి మీద బతుకుతూ వారికే చితిపేర్చుతారా?
- నమ్మలేని నిజాలు...చీటీ వెనక చీకటి మోసాలు
- చిట్ ఫండ్స్ లీలలు...చీకటి కోణాలు

కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888

హైదరాబాద్,నేటిధాత్రి: పొదుపు చేసుకుంటే బతుకులు బాగుపడతాయని, పైసా పైసా దాచుకొని, ఆకలిని కూడా దిగమింగుకొని, అవసరాలు వాయిదా వేసుకొని, కోరికలు చంపుకొని, చీటి పేరుతో సొమ్ముదాచుకుంటే, ప్రాణాలు పోతే ఇక ఆ పొదుపెందుకు? ఆ పొదుపు సంస్థల మనుగడ ఎందుకు? రెక్కాడితే గాని డొక్కాడని బతుకులనుంచి, తిన్నా అరగని సంపన్నులదాకా పొదుపు ఒక మదుపు. కొందరి భవిష్యత్తుకు పునాది. మరికొందరికి తరతరాలకు తరగని ఆస్థి. అందుకు అనువైన మార్గాలుగా చీటిపేరుతో పొదుపు...ఇది కొందరికి వ్యాపారం. పేద వాడు, సగటు వ్యక్తి కూడబెట్టే పైసా,పైసాతో కోట్లు కూడబెట్టుకునేందుకు అనువైన సంపాదనకు మార్గం. అదే చీటి వ్యాపారం. దానికి చీడపట్టింది. చీటింగ్ నేర్చింది. జనం సొమ్ముతో చిట్ ఫండ్స్ కంపనీల నిర్వాహకులు జల్సాలకు అలవాటుపడ్డారు. జనం సొమ్ముతో కోట్టు కూడబెట్టుకునేందుకు తెగబడ్డారు. ఆస్థులు పెంచుకుంటున్నారు. సమాజంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో చెలరేగిపోతున్నారు. వారి అండ చూసుకొని కస్టమర్లనే పీక్కుతింటున్నారు. జనం బోరున విలపిస్తున్నారు. హుండీలో వేసిన సొమ్ము తిరిగి రాదన్నట్లు, చీటి వేసిన సొమ్ముకూడా కొందరికి అలాగే మారింది. వారి జీవితాలకు పొదుపే శాపమైపోతోంది. జనం దాచుకున్న సొమ్ముతో చిట్‌ఫండ్స్ వ్యాపారులు భూములు కొనుగోలు చేస్తున్నారు. రియల్ వ్యాపారం సాగిస్తున్నారు. చీటి పూర్తయిన వారికి సొమ్ముకు బదులు జాగలు అంటకడుతున్నారు. పొదుపు

2లో..

సీఎం కేసీఆర్ వరుస భేటీలు

న్యూఢిల్లీ ,నేటిధాత్రి: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేసీఆర్ వారి దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, గజేంద్ర షేకావత్ సీఎం కేసీఆర్ కలిశారు.రీజినల్ రింగ్ రోడ్డును ఆమోదించినందుకు గడ్కరీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లకు నిధులు కోరే అవకాశం ఉంది. నూతన జాతీయ రహదారుల నిర్మాణంపై విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది. ఇప్పటికే మంజూరైన హైవేలకు త్వరగా నెంబర్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు. హైవేల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్వహణకు నిధులు కేటాయించాలని గడ్కరీని సీఎం కేసీఆర్ కోరారు. జాతీయ రహదారుల విస్తరణ, కొత్త ప్రతిపాదనలు కేసీఆర్ సమర్పించారు.

- రాష్ట్ర అభివృద్ధి , నిధులపై వరుస బేటీలు
- కొనసాగుతున్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన
- పలు అంశాలపై కేంద్రమంత్రులతో చర్చలు

2లో..

అమెరికన్ సామ్రాజ్యవాదులకు అఫ్గాన్‌లో అవమాన ఓటమి

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్

హైదరాబాద్ ,నేటిధాత్రి: అమెరికన్ సామ్రాజ్య వాదులకు ఆఫ్ఘనిస్తాన్ దేశంలో అవమానకర ఓటమి ఎదురైందని అమెరికా పరాజయం అన్నింటికంటే ఎక్కువగా సామ్రాజ్యవాదుల కాగితపు పులులనే విషయాన్ని మరోసారి ధ్రువీకరించిందని భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓటమి అమెరికా దేశానికి కాకుండా దానితోపాటు అంతర్గత

చీటీ పేరుతో జరిగిన మోసాల బారిన పడినవారు వారి వివరాలు వెల్లడిస్తే చాలు...కంపనీల మోసాలు ఎండగడతాం...చట్టం దృష్టికి తీసుకొస్తాం...మీకు నేటిధాత్రి అండగా వుంటుంది

మా సహనాన్ని పరీక్షిస్తున్నారా..?

దిల్లీ,నేటిధాత్రి: ట్రైబ్యునళ్లలో ఖాళీలు, నియామకాల వ్యవహారంలో కేంద్రం తీరుపై సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తం చేసింది. న్యాయస్థానం తీర్పులు, ఉత్తర్వులను కేంద్రం గౌరవించట్లేదని ఆగ్రహించింది. ప్రభుత్వం తమ సహనాన్ని పరీక్షిస్తోందని మండిపడింది. ఇక తమ వద్ద కొన్ని ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, వారంలోగా కేంద్రం తమ తీరు మార్చుకోవాలని స్పష్టం చేసింది.ట్రైబ్యునళ్లలో నియామకాలకు సంబంధించిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ''ఎన్‌సీఎల్‌టీ(నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్), ఎన్‌సీఎల్‌ఏటీ(నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్) వంటి కీలక ట్రైబ్యునళ్లలో ఖాళీలున్నాయి. ఇవి దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా కీలకమైనవి. వీటితో పాటు సాయుధ బలగాలు, వినియోగదారులకు సంబంధించిన ట్రైబ్యునళ్లలోనూ చాలా ఖాళీలు ఉన్నాయి. దీని వల్ల అనేక కేసుల్లో పరిష్కారం లభించక వాయిదాలు వేయాల్సిన పరిస్థితి వస్తోంది" అని ధర్మాసనం పేర్కొంది. దీనికి కేంద్రం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. రెండు నెలల్లోగా నియామకాలు చేపడతామని తెలిపారు.దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "గత రెండేళ్ల నుంచి ట్రైబ్యునళ్లలో ఖాళీలు ఉన్నాయి. ఇప్పటివరకు ఒక్క నియామకం కూడా చేపట్టలేదు. నియమాకాలు చేపట్టకుండా మీరు ట్రైబ్యునళ్లను బలహీనపరుస్తున్నారు. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలు, ఉత్తర్వులను కేంద్రం గౌరవించట్లేదు. ఇది చాలా విచారకరం. మేం కేంద్రంతో ఘర్షణకు దిగాలనుకోవట్లేదు. కానీ మీరు మా సహనాన్ని పరీక్షిస్తున్నారు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఈ వ్యవహారంలో తమ వద్ద కేవలం మూడు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ.. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు తెలిపారు. "1. కేంద్రం తెచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణల చట్టంపై స్టే ఇవ్వడం. 2. ట్రైబ్యునళ్లను రద్దు చేసి హైకోర్టులకు అధికారాలివ్వడం. 3. కోర్టు స్వయంగా ట్రైబ్యునళ్లలో నియామకాలు చేపట్టడం.. వీటితో పాటు కేంద్రంపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టే ఆప్షన్‌ను కూడా పరిగణించాల్సి వస్తుంది" అని సీజేఐ హెచ్చరించారు. ట్రైబ్యునళ్లలో నియామకాలు చేపట్టేందుకు వారం గడువు కల్పిస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. అప్పటికైనా కేంద్రం తమ తీరు మార్చుకుంటుందని ఆశిస్తున్నట్లు పేర్కొంది.

- కేంద్రం వైఖరిపై సుప్రీం అసహనం
- ట్రిబ్యునళ్ళ ఖాళీలు , నియామకాల్లో నిర్లక్ష్యం
- వారంలోగా తీరు మార్చుకోవాలని స్పష్టం చేసిన కోర్టు
- నిర్లక్ష్యం వల్లే కేసుల పరిష్కారంలో జాప్యం

ధనమా..దైవమా!?

- అభయాంజనేయ స్వామికే శఠగోపం
- కొండనుంచి దించినా..అడిగే దిక్కులేదు
- అంతా ఊహించిందే జరిగింది?
- విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించిన దుండగులు
- గుడిని, విగ్రహాన్ని కదలనివ్వమన్న వాళ్లు చోద్యం చూస్తున్నారు
- నాయకులంతా ఆ తాను ముక్కలే..!
- పత్తాలేని భాజపా, భజరంగదళ్ నేతలు
- ఇంత జరుగుతున్నా మాట్లాడని మఠాధిపతులు
- పైసా మే పరమాత్మ అంటే ఇదెనేమో..?
- తత్వం ఇలా కూడా బోధపడుతుందా

హైదరాబాద్,నేటిధాత్రి: వెలిసిన దేవుడికి కూడా దిక్కులేదు. ప్రజలను కాపాడే దేవుడికే కోవెల లేదు. గుట్ట మీద వెలిస్తే, గుట్ట కిందకి తెచ్చినా ఆయనే పట్టించుకోవడంలేదు? నిత్యం కొలిచేవారే చేసే అపచారాన్ని ప్రశ్నించేవారు లేరు...పాలకులకు పట్టింపులేదు. అధికారులకు అక్కరలేదు. ప్రతిపక్షాలకు సమయం లేదు. బిజేపికి తీరికలేదు. దాన్ని మోసే ధార్మిక సంఘాలకు సమాచారం లేదు. కొట్లాడతామన్న భజరంగదళ్‌కు ఎవరి సపోర్టు లేదు. దేవుణ్ణి కదిలిస్తే ఊరుకునేది లేదు. గుడిని ముట్టుకుంటే ఉపేక్షించేది లేదన్న మాటలు మాట్లాడిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఎందుకు పట్టించుకోలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రెడ్‌ఫోర్టు అక్బర్ ప్రాపర్టీస్ లిమిటెడ్ , షేక్‌పేట, సర్వేనెంబర్ 403లో అసలు ఏం జరుగుతోంది? అసలు ఆ ప్రాపర్టీ ఎవరిది? దాని వెనకాల వున్నదెవరు? భక్తులు ఇంత మంది గుడి గురించి పోరాటం చేస్తుంటే ,

2లో..

ఇక యూనివర్సిటీల దగ్గర దీక్ష

హైదరాబాద్,నేటిధాత్రి: నిరుద్యోగ దీక్షపై వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రూటు మార్చారు. రేపటి నుంచి యూనివర్సిటీల ముందు దీక్షలు చేయాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం పాలమూరు యూనివర్సిటీ ముందు నిరుద్యోగ దీక్ష చేయాలని నిర్ణయించారు. ఇక నుంచి ప్రతి మంగళవారం యూనివర్సిటీ ముందు ఆందోళనలు చేయాలని భావిస్తున్నారు. అయితే షర్మిల చేస్తున్న నిరుద్యోగ దీక్షకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం నుంచి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను పరామర్శించి అక్కడే ప్రతి మంగళవారం నిరుద్యోగ దీక్షలు చేస్తున్నారు. ఇప్పటివరకు 12 కుటుంబాలను షర్మిల పరామర్శించారు. వరుసగా 8 చోట్ల ఉద్యోగ దీక్షలు చేశారు. అయితే ఆత్మహత్య చేసుకుంటున్న కుటుంబాలు దీక్షలపై విముఖత వ్యక్తం చేస్తున్నారు. రెండు చోట్ల కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు. మంచిర్యాల జిల్లా సిరిసేడులో ఓ నిరుద్యోగి కుటుంబం షర్మిలను రావొద్దని విజ్ఞప్తి చేసింది.ముందుగా అనుకున్నట్లు రాష్ట్రంలో ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకున్న 167 కుటుంబాలను షర్మిల పరామర్శించాలని అనుకున్నారు. అయితే ఆ సంకల్పానికి అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఇక నుంచి ఆత్మహత్య చేసుకున్న

- నిరుద్యోగ దీక్షలో స్వల్ప మార్పులు
- మొదటగా పాలమూరు యూనివర్సిటీ ముందు దీక్షకు పార్టీ నిర్ణయం

2లో..

100 కి.మీ. పూర్తైన పాదయాత్ర

వికారాబాద్,నేటిధాత్రి: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్ర 100 కి.మీ. పూర్తి అయింది. దీంతో వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ వద్ద ఆ పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వంద కిలోల కేక్ కట్ చేశారు. గత నెల 28న చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద నుంచి ఆయన పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే.

మార్చి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్ , నేటిధాత్రి: తెలంగాణ ఇంటర్మీడియట్ 2021-22 విద్యా సంవత్సరాన్ని సోమవారం బోర్డు ఖరారు చేసింది. ఈ సారి పరీక్షల విధానంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. అర్ధ సంవత్సరం, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆన్‌లైన్ తరగతులతో కలిపి విద్యా సంవత్సరంలో 220 పని దినాలుంటాయని తెలిపింది. దసరాకు పండుగకు ఆదివారంతో కలిపి అక్టోబర్ 13వ తేదీ నుంచి 16 వరకు సెలవులు ఇచ్చింది. 17న ఆదివారం కాగా.. 18న తరగతులు ప్రారంభమవుతాయని తెలిపింది. డిసెంబర్ 13 నుంచి 18వ తేదీ వరకు అర్ధ సంవత్సర పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది.వచ్చే ఏడాది జనవరిలో సంక్రాంతి పండుగకు 13వ తేదీ

2లో..

నగరంలో నేడు భారీ వర్షం

- అవసరమైతే తప్ప బయటకు రావోద్దని హెచ్చరిక
- సహాయం కోరకు టోల్‌ఫ్రీ ఏర్పాటు
- వర్షాలతో తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

హైదరాబాద్,నేటిధాత్రి: హైదరాబాద్ నగరంలో మరోసారి భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల మధ్యలో భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఉదయం నుంచి కురుస్తున్న సాధారణ వర్షం ఇలాగే మరో 8 గంటల పాటు కురిసే అవకాశముందని పేర్కొంది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని.. అవసరమైతే తప్ప రానున్న గంట సమయంలో బయటకు వెళ్లకూడదని జీహెచ్ఎంసీ అధికారులు ట్విటర్ ద్వారా వెల్లడించారు. జంటనగరాల వాసులు సాయం

2లో..

'చీటి'ంగ్‌తో బ్రతుకు చిద్రం

మొదటిపేజి తరువాయి

దారులను, ఆఖరుకు ఆ కంపనీలకే రుణగ్రహీతలుగా మార్చుతున్నారు. వారిని రుణగ్రస్థులుగా మార్చుతున్నారు. శాపగ్రస్తులను చేసి ఆడిస్తున్నారు. రూపాయి దాచుకుంటే బతుక్కు భరోసా కల్గుతుందని ఆశ పడితే, బతుకు మరింత భారం చేస్తున్నారు. ప్రజల బతుకులు బజారు పాలు చేస్తున్నారు. వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. ఆఖరుకు ఉసురుతీస్తున్నారు. పాలకపెద్దలారా చూస్తున్నారా? సమాజమా వింటున్నారా? వడ్డీ ఆశలకు జీవితాలు ఆవిరైపోతున్నాయి...గమనించండి! మేలుకోండి!!

కంపనీల ఏర్పాటు అంతా జిగేల్..జిగేల్?

చిట్‌పండ్ కంపనీ ఏర్పాటు అంటే ఎలా వుండాలి? మొత్తం జనానికి తెలియాలి. జనం ఆకర్షితులు కావాలి. కోరికోరి వచ్చి, ఆ కంపనీలో పెట్టుబడులు చీటి పేరుతో పెట్టాలి. అందుకు పెద్దఎత్తున జనానికి నమ్మకం కల్గించాలి. ఏదో ఒక సినీ హీరోనో, హీరోయిన్ కంపనీ ఓపెనింగ్‌కు తేవాలి....అంతకు ముందు పెద్దఎత్తున పబ్లిసిటీ చేయించాలి. కంపనీ ఓపెనింగ్‌కు జనం విరగబడేలా చేయాలి. స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, పేరు మోసిన బడా వ్యాపారులను పిలవాలి. జనానికి పిచ్చెక్కెలా చేయాలి. ఇది నేటి నయా వ్యాపారం ట్రెండ్...ఇలా హంగూ ఆర్భాటాలతో ఏర్పాటు చేసిన చిట్‌ఫండ్ కంపనీలు జనం సొమ్ము నొక్కి, బోర్డు తిప్పేసిన సందర్భాలు అనేకం వున్నాయి. అయినా జనం ఇదే నమ్ముతారు..వాళ్లనే విశ్వసిస్తారు..ఇదే చీటి వ్యాపారులకు కలిసొస్తున్నది...వారిని కుబేరులను చేస్తున్నది. పొదుపు చేసిన కష్టమర్లను కష్టాల, నష్టాల పాలు చేస్తున్నది..

ఒక్కసారి అడుగు పెడితే...?

అందమైన ఆకర్షణీయమైన కార్యాలయం. అది కూడా వారి సొమ్ము కాదు. కాస్తో, కూస్తో జనానికి తెలిసిన ఏజెంట్లు, ఇంకేముంది...ఈ మాత్రం చాలు చిట్‌ఫండ్ కంపనీ వ్యాపారం మొదలుపెట్టడానికి..జనాన్ని ఆకర్షించడానికి...ఇంతే...కాని లాభం లెక్కలేదు..ఏ లెక్కలోకి రాదు...పైన పటారం..లోన లొటారం...కాని ఏ వ్యక్తికైనా కనిపించేందంతా పైన వున్న హంగులు ఆర్భాటాలు...వాటిని చూసి మోసపోవడం అందరి వంతు...ఇదే చిట్‌ఫండ్ వ్యాపారుల పెట్టుబడి తంతు...

మా కంపనీలో చిట్...నో చీట్

ఇదే మాట అన్ని కంపనీలు చెప్పేవే...పుసుక్కున ఆ మాటలు నమ్మి, పొరపాటున చీటి వేస్తే..ఇక అంతే...మీ ఆదాయమంతా ఆ చిట్ కంపనీకే చేరాలి. నెలనెలా అంతా అక్కడే జమ కావాలి. కాని అది మీ కోసం కాదు... ఆ కంపనీ కోసం...చీటీ వేసేముందు ఎంత ఆప్యాయత? ఎంత మర్యాద? ఆ ఎంత హుందాతనం...ఒక్కనెల వాయిదా చెల్లించావంటే చాలు...ఆ కథే వేరు...మిగతా నెలలలో ఒక్క రోజు లేటైనా డిఫాల్ట్ మెంబర్ మద్ర పడుతుంది. ఇక అంతే ఆ చీటీ మీద ఆశలు వదులుకోవాల్సిందే...ఒక వేళ ఎంతో అవసరమొచ్చి చీటి పాడుకున్నా, ష్యూరిటీల పేరుతో నెలలకు నెలలు వాయిదాలు...ఎప్పుడిస్తారో తెలియదు. ఎంత చేతికొస్తుందో అర్థం కాదు...ఎందుకింత తక్కువైందన్నది అడిగేందుకు హక్కులేదు. వారు దయతలిచి ఇచ్చింది తీసుకోవాల్సిన పరిస్థితులు ఎదురౌతున్నాయి. ఇది బహిరంగ రహస్యమే...అయినా అడిగేవారు ఏరి? పట్టించుకునేవారు ఏరి? మా కంపనీలో చీటి వేయండని అందమైన ప్రచారం చేసిన కంపనీలే చీట్ చేస్తుంటే ఇక జనం సొమ్ముకు భరోసా ఏది?

చిట్టీకీ, భూమికి లింకేంటి?

భవిష్యత్తు అవసరాలకు పనికొస్తుందని, ఆపదల్లో ఆదుకుంటుందని కడుపు కట్టుకొని కొద్ది, కొద్దిగా పోగుచేసుకున్న సొమ్మును ఎక్కడ దాచుకుంటే భద్రంగా వుంటుంది? ఏం చేస్తే మరింత లాభమౌతుందని పొదుపు దారుడు ఆలోచించుకోవాలి. గాని చిట్‌ఫండ్ కంపనీలే నిర్ణయిస్తే ఎలా? వారిని వంచిస్తే ఎలా? పొదుపు దారుడిని అప్పుదారుడు చేస్తే ఎలా? తెలియక చేసిన తప్పు జీవితాన్ని తుంచేస్తుందంటే....ఇదే... తెలియని సంస్థలో చీట్ వేయడం కూడా అలాంటిదే అని అనేక మంది ద్వారా తేలిపోతోంది. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత పెంచుకోవడానికో లేదా, ఇంట్లో పిల్లల పెళ్లిళ్ల కోసమనో, చీటిపేరుతో దాచుకున్న సొమ్ముతో చిట్‌ఫండ్ కంపనీలు, బలవంతంగా భూములు కొనుగోలు చేయించడం ఏమిటన్నది ఎవరూ అడగరా? జనమేమో...చిట్‌ఫండ్ కంపనీలో పెట్టుబడి పెడితే, ఆ కంపనీలేమో! భూముల మీద పెట్టి జనాన్ని ఇబ్బందుల పాలు చేస్తారా? అసలు చిట్టీ వ్యాపారానికి, రియలెస్టేట్‌కు లింకు పెట్టి జనాన్ని మోసం చేయడం ఏమిటి? ఇదెక్కడి సహజ న్యాయసూత్రం. పైగా జానానికి ఏదో మేలు చేస్తున్నట్లు కలరింగ్ ఇవ్వడం? ఇంతటి మోసాలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది... ప్రజలారా...తస్మాత్‌జాగ్రత్త...మీ సొమ్ముకు మీరే భద్రత..! లేకుంటే చిట్ కంపనీల మాయలో బోల్తా!! మేలుకుంటేనే బతుక్కు భరోసా...లేకుంటే బతుకు తలకిందులే మరి...తెలుసా!!!

చిట్‌ఫండ్ మోసాలు..

వరుస కథనాలు...మీ నేటిధాత్రిలో.....

నగరంలో నేడు భారీ వర్షం

మొదటిపేజి తరువాయి

కోసం 040- 2955 5500 నంబర్‌ను సంప్రదించాలని జీహెచ్ఎంసీ అధికారులు కోరారు.సోమ, మంగళవారాల్లోనూ అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ రాష్ట్ర సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. బంగాళాఖాతంపై గాలులతో ఉపరితల ఆవర్తనం ఉంది. దీని ప్రభావంతో సోమవారం అక్కడే అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా. తెలంగాణ పక్కనే మరఠ్వాడాపై 4.5 కిలోమీటర్ల ఎత్తున గాలులతో మరో ఉపరితల ఆవర్తనం ఉంది. రుతుపవనాల గాలుల ద్రోణి దిల్లీ బాలంగీర్, కళింగపట్నం మీదుగా బంగాళాఖాతం వరకూ వ్యాపించింది. భూమికి 5.8 కిలోమీటర్ల ఎత్తున గాలుల్లో అస్థిరత ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి వల్ల అక్కడక్కడ లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశాలున్నాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వాతావరణశాఖ సూచించింది.

సీఎం కేసిఆర్ వరుస భేటీలు

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్ ఓఆర్ఆర్-కల్వకుర్తి మధ్య జాతీయ రహదారి నిర్మించాలని కోరారు. సీఆర్ఐఎఫ్ వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు తక్షణమే పరిష్కరించాలని, చౌటుప్పల్-సంగారెడ్డి సదరన్ ఎక్స్‌ప్రెస్ వే మంజూరు చేయాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం రహదారిని విస్తరించాల్సిన అవసరం ఎంతో ఉందని గడ్కరీ దృష్టికి కేసీఆర్ తెచ్చారు. రాష్ట్రంలో 1,138 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు. అంతేకాకుండా రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గడ్కరీని కేసీఆర్ కోరారు.

69 కోట్లు దాటిన టీకా సంఖ్య

మొదటిపేజి తరువాయి

న్యూఢిల్లీ,నేటిధాత్రి: దేశంలో కరోనా టీకా తీసుకున్న వారి సంఖ్య 69 కోట్లు దాటింది. సోమవారం నాటికి 69, 68, 96,328 మంది వ్యాక్సిన్ వేయించుకున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే సోమవారం రికార్డు స్థాయిలో కోటి మందికిపైగా టీకా డోసులు తీసుకున్నారని చెప్పింది. ఒక్క రోజే కోటీ మందికిపైగా టీకా వేయించుకోవడం గత 11 రోజుల్లో మూడోసారి అని పేర్కొంది. 69 కోట్లు దాటిన టీకా తీసుకున్న వారి సంఖ్యమరోవైపు, కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్, డెవలప్‌మెంట్ గ్లోబల్ హెల్త్ అడ్వైజర్ నిక్ టాంలిన్సన్ ఉపాధి, కార్మిక, సామాజిక వ్యవహారాల డైరెక్టర్ స్టెఫానో స్కార్‌పెట్టాతో ఇటలీలో వేర్వేరుగా భేటీ అయ్యా రు. వారితో ప్రపంచ ఆరోగ్య ప్రాముఖ్యతపై చర్చించినట్లు ట్వీట్ చేశారు.

మార్చి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజి తరువాయి

నుంచి 15 వరకు మూడు రోజులు సెలవులు ప్రకటించింది. మళ్లీ 17న తరగతులు ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 10 నుంచి 18 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతాయని, 23వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. మార్చి 23 నుంచి ఏప్రిల్ 15 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు తెలిపింది. మే చివరి వారంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని చెప్పింది. ఏప్రిల్ 14 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ఉంటాయని, జూన్ 1న కాలేజీలు పునః ప్రారంభమవుతాయని వివరించింది. ఈ మేరకు సోమవారం అకాడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్‌బోర్డు కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్ విడుదల చేశారు.

ఇక యూనివర్సిటీల దగ్గర దీక్ష

మొదటిపేజి తరువాయి

కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని షర్మిల భావించారు. దీంతో ఆమె రూటు మార్చుకున్నారు. ఇందులో బాగంగానే రేపటి నుంచి (మంగళవారం) నుంచి యూనివర్సిటీల ముందు ఆందోళనకు సిద్ధమవుతున్నారు

24 గంటల్లో 301 కరోనా కేసులు

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 301 కరోనా కేసులు నమోదయ్యాయని వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది. తాజాగా నమోదైన కేసులతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 6,59,844కు చేరింది. కొత్తగా 339 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటి వరకు 6,50,453 మంది డిశ్చార్జి అయ్యారు. వైరస్‌తో మరో ఇద్దరు మృత్యువాతపడగా.. ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 3,866కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో కొవిడ్ రికవరీ రేటు 98.57శాతంగా ఉందని, రాష్ట్రంలో 5,505 యాక్టివ్ కేసులున్నాయని ఆరోగ్యశాఖ వివరించింది. ఇవాళ ఒకే రోజు 67,720 కొవిడ్ టెస్టులు చేసినట్లు చెప్పింది. తాజాగా నమోదైన కొత్త కేసుల్లో అత్యధికంగా జీహెచ్ఎంసీ నుంచి 70, కరీంనగర్ నుంచి 31, హనుమకొండ నుంచి 22 పాజిటివ్ కేసులు రికార్డయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది.

అర్థశాస్త్ర అధ్యాపకుడికి సన్మానం

సిద్దిపేట,నేటిధాత్రి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి హెచ్. ప్రసాద్ మరియు అర్థశాస్త్ర విభాగం అధిపతి డా.కె. భవాని అర్థ శాస్త్ర అధ్యాపకుడు అయిన డాక్టర్ ఏం. శ్రద్ధానందం కు ఎక్సెంట్ రీసెర్చ్ అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం ఘనంగా సన్మానించారు. తమిళనాడుకు చెందిన ఈస్ట్ ఎన్విరాన్మెంటల్ అడ్వైజరీ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అనే సంస్థ డాక్టర్ ఎం శ్రద్ధానందం యొక్క పరిశోధనలను ,సమాజానికి వారు చేస్తున్న సేవను గుర్తించి ఎక్సెంట్ రీసెర్చర్ 2021సంవత్సరానికి గాను అవార్డును ఆదివారం ఆన్లైన్లో తీసుకోవడం జరిగిందని ఈ అవార్డును ప్రొఫెసర్ కె వీకే మల్హోత్రా మెంబర్ సెక్రటరీ ఐ సి ఎస్ ఎస్ ఆర్ అందజేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.శ్రద్ధానందం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నాలుగు పుస్తకాలు ప్రచురించబడ్డాయని వీరు "రైతు ఆత్మహత్యల "పైన "ఆసరా పెన్షన్" ల పైన కొత్త ప్రవాహము (వ్యాసాల సంపుటి)మరియు "రీసెర్చ్ కార్నర్"అనే వ్యాసాల సంపుటి వారు ప్రచురించారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వానికి "రైతు బీమా" పైన మరియు "సామాజిక భద్రత పింఛన్లు" పైన పాలసీ డాక్యుమెంట్ ను తయారుచేసి అందజేయడం జరిగిందని అంతే కాకుండా రైతు ఆత్మహత్యల పైన, కరువు కాటకాల పైన, చెంచుల సామాజిక ఆర్థిక అంశాలపైన, చెంచుల అక్షరాస్యత పైన, కులవివక్ష పైన నీటిపారుదల రంగం పైన, రైతు కుటుంబాల పరిస్థితుల పైన, వివిధ సామాజిక ఆర్థిక అంశాల పైన అంశాలపైన వారి వ్యాసాలు వ్రాసినారు డాక్టర్ యం. శ్రద్ధానందం యొక్క సుదీర్ఘ పరిశోధన అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ సంస్థ ఎక్సెంట్ రీసెర్చ్ అవార్డును 2021 కి గాను ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవార్డు కళాశాల యొక్క కళాశాల యొక్క గుర్తింపు విషయంలో ఉపయోగ పడుతుందని వీరి పరిశోధనలు మిగతా వారికి ఆదర్శం కావాలని డాక్టర్ శ్రద్ధానందం ను అభినందించారు అదేవిధంగా అర్థ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే. భవాని మాట్లాడుతూఈ అవార్డు డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు తెచ్చిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె హుస్సేన్ ఐక్యూఏసీ కోర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, డాక్టర్ గోపాల సుదర్శనం, అర్థ శాస్త్ర అధ్యాపకులు టి.మల్లేశం

ధనమా...దైవమా!?

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఆ కంపనీ ఎవరిది? దాని వెనకు వున్న వ్యక్తులు ఎవరు? అసలు సూత్రదారులెవరు? పాత్రదారులెవరు? వారి పాత్ర ఎంత? వారి వాటా ఎంత? మొత్తం దానిపై పెత్తనం ఎవరిది? ఇవన్నీ బైటకు వస్తేగాని అసలు సంగతులు బైటకు పొక్కవు. అయినా ఓ పదెకరాల స్థలంలో ఇంత గోప్యత ఎందుకు? ముందున్న స్థలాన్ని మూసేస్తే చాలు...వెనకున్న మరో పదెకరాలు ఏం చేస్తారు.. ఎవరికైనా ఇచ్చారా? ఇస్తే...దానికి దారేది? ఇదే కంపనీకి అప్పగిస్తారా? అందుకే ఇంత తంతు నిర్వహిస్తున్నారా? గుడి వున్న స్థలంతోపాటు, గుడి వెనకాల వున్న స్థలమంతా దారాధత్తం చేశారా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేస్తే ఏ రూపకంగా చేశారన్న బాగోతాలు బైట పడతాయని దేవున్ని సైతం తప్పిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.ఇంతకీ అక్కడ ఏం జరగుతోందన్నది స్థానిక నాయకులకు అవసరంలేదా? ప్రజా ప్రతినిధులు కూడా వారికి వంత పాడుతున్నారా అనే వాదనలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. రాత్రికి రాత్రి అభయాంజనేయ స్వామి వారి విగ్రహం ఎలా కిందికి వచ్చింది? ఎవరు తెచ్చారు? ఎలా తెచ్చారు? ఎవరి ప్రోద్భలంతో ఆంజనేయ స్వామి విగ్రహం తెగలిగారు? ఎంత ధైర్యం వుంటే ఆ పని చేయగలరు? ఎవరి అండ చూసుకొని తెచ్చినవాళ్లు తెచ్చారు? తెప్పించిన వారు అంతగా ఎలా తెగిస్తున్నారు? దైవ కార్యం కన్నా, వ్యాపారం ఎక్కువైందా? దానికి సహకరిస్తున్న పెద్దలెవరు? అసలు ఆ స్థలం వెనక వున్న పెద్ద పెద్దవాళ్లెవరు? అన్నది తెల్సాల్సివుంది. ప్రస్తుతం ప్రజా ప్రతినిధిగా పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ పెద్ద నాయకుడు తోపాటు, ఇటీవల ఓ పార్టీనుంచి భహిష్కరించబడిన నేత కలిసి సాగించే వ్యాపారంలో భాగమే ఈ స్థల వివాదమన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. ఇది ఎంతవరకు నిజమన్నది వాళ్లే చెప్పాలి. ఏది ఏమైనా దేవుడికే దిక్కులేకుండా చేస్తున్నారు. తెల్లారితే పూజలు, పునస్కారాలు అంటూ చెప్పే నీతులకు, చేసే చేతలకు తేడాను చూపిస్తున్నారు. ఇప్పుడు కాకపోయినా, ఎప్పటికైనా దీని వెనకాల ఉన్నది ఎవరన్నది బైటకు రాకతప్పదు. అప్పుడుగాని జరగాల్సింది జరగకుండా వుండకపోదని భక్తులు అంటున్నారు.

కాపాడతామన్నవారెక్కడ

కొన్నేళ్లుగా పూజలందుకుంటున్న హనుమాన్‌కు ఇలాంటి పరిస్థితి తీసుకొచ్చింది ఎవరు? సరే..ఎవరి లెక్కలు వారికి వున్నప్పటికీ, అక్కడ వెలిసి గుడి, ఈ మధ్య వెలిసింది కాదు. దానికి కూడా ఓచరిత్ర వుంది. ఈ సంగతి తెలియకుండానే అధికారులు ఆ స్థలాన్ని రెడ్‌ఫోర్టు అక్బర్ ప్రాపర్టీస్‌కు అప్పంచారా? అక్కడ గుడి వున్న సంగతి తెలిసిన తర్వాత కూడా ఎందుకు అప్పగిస్తున్నారు. మొత్తం వ్యవహారం చూస్తుంటే, అధికారులు కావాలనే, దాని వెనక వున్న పెద్దలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

కానరాని బిజేపి పెద్దల జాడ

మాటకు ముందు జై శ్రీరాం అన్న మాటలు చెప్పడమేకాదు, అయోధ్యలో శ్రీరామ మందిరనిర్మాణం నినాదంతో ఇంత ఎదిగిన బిజేపి పార్టీ, హనుమాన్ గుడిని కాపాడలేకపోతుందా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆ పార్టీకి అండగా నిలిచే ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు ఏం చేస్తున్నాయి? సాక్ష్యాత్తు హనుమాన్‌పేరునే పెట్టుకున్న భజరంగదళ్ లాంటి సంస్థలు చేస్తున్న ఆందోళన బిజేపి నేతలకు కనిపించడం లేదా? వారి ఆగ్రహం కనిపించడం లేదా? వారి విన్న పాలు వినిపించడం లేదా? గత కొంత కాలంగా ఒక్క భజరంగదళ్ మాత్రమే కొంత

కొట్లాడుతోంది. కాని దాన్ని కూడా బిజేపి ఎందుకు పట్టించుకోవడం లేదు. ఆరెస్సెస్ ఎందుకు స్పందించడం లేదు. స్థానిక బిజేపి కార్పోరేటర్ ఎవరి వైపు నిలిచారు? దేవుని వైపా? స్థలం యజమానుల వైపా? అక్కడి ప్రజలు ఏమనుకుంటున్నారు? అన్నది ఎన్నడైనా బిజేపి విన్నదా?

రాజాసింగ్ ఇప్పుడు ఏంచెబుతారు

భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నవారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని ఘంటాపథంగా చెప్పిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆయనకు కూడా దాని వెనక వున్నవారు తెలిసిపోయారా? లేకవారినుంచి అందాల్సిన సమచారం అందిందా? తమకు తోడుగా నిలవాలని కోరారా? అన్న ప్రశ్నలు భక్తులు లేవనెత్తుతున్నారు. దేవుడి గుడిని కదిలిస్తే ఊరుకునేది లేదని, గుడికి మెట్లు వేయించే బాధ్యత నాది అని భక్తులకు హామీ ఇచ్చిన రాజాసింగ్ ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తిన్నాడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గుడిని కదిలిస్తే కన్నెర్ర చేస్తామన్నవారు ఎవరూ కనిపించడం లేదన్న మాటలే వినిపిస్తున్నాయి?

విగ్రహం తొలగించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి: పల్లపు గోవర్ధన్

అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని గుడిలోనుంచి తొలగించి, కిందకు తెచ్చినవారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని పల్లపు గోవర్ధన్ డిమాండ్ చేశారు. ధర్మానికి విఘాతం కల్గించిన వారిని ఉపేక్షించకూడదని ఆయన అన్నారు. రాత్రికిరాత్రి విగ్రహాన్ని తొలగించడం గొప్ప కాదని, భక్తులు కొలుచేలా గుడి బాగు చేయడం గొప్ప అని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత కార్పోరేటర్లు, మాజీలు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తిరిగి అభయాంజనేయ స్వామిని తిరిగి యాధా స్థానంలో పున ప్రతిష్ట చేసేదాకా తమ పోరాటం ఆగదని గోవర్ధన్ ప్రకటించారు. దీని వెనకాల ఎంత పెద్ద వాళ్లున్నా, దిగిరాక తప్పదని దేవునితోనే పెట్టుకున్నవారు ఎవరూ బాగుపడలేదన్నారు. కొంత మంది యువకులతో కలిసి ధర్నా చేసిన పల్లపు గోవర్ధన్‌తోపాటు, యువకులను పోలీసులు అరెస్టు చేసి జూబ్లిహిల్స్ స్టేషన్‌కు తరలించారు.

అమెరికన్ సామ్రాజ్యవాదులకు అఫ్గాన్ లో అవమాన ఓటమి

మొదటిపేజి తరువాయి

భారత్ కు కూడా ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం భారత్ దక్షిణాసియా దేశాలలో ఒంటరిగా కావడంతోపాటు అఫ్గాన్ తాలిబాన్లకు విజయం చేకూరడంతో దాని పరిస్థితి కుడితిలో పడ్డ ఎలకల మారిందన్నారు. అర్ధరాత్రి బగ్రామ్ స్థావరం నుంచి ఏ ప్రకటన చేయకుండానే బయలుదేరడం మొదలుకొని తన దౌత్యవేత్తలు తమకు సహకరించిన పౌరుల తరలింపుకు పడిన పాట్లను చూస్తే అమెరికా 1975లో సైగాన్ నుంచి వారి సేవలు అత్యంత దయనీయమైన ఉపసంహరణ దృశ్యమే పునరావృతం అయినట్లుగా కనిపిస్తోందన్నారు. అవమానకరమైన ఓటములు అమెరికాకు కొత్తేమీ కాదని తెలుపుతూ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ ఆర్థిక వ్యవస్థను యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మార్చి దేశాన్ని ప్రాణాంతకమైన ఉత్పత్తి హబ్ గా చేశారని ఈ ప్రాణాంతకర మారణాయుధాలను ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేయడంతో పాటు ప్రపంచ అధిపత్యం కోసం ఒక ఘాతుక వ్యూహాన్ని రూపొందించారని ఈ వ్యూహంలో భాగంగానే ఈ ప్రపంచంలో జరుగుతున్న అనేక స్థానిక కారణమయ్యారు. యుద్ధాలలో అమెరికా రాజకీయంగా సైనికంగా జోక్యం చేసుకుంటూ వారిపై తమ ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నారని ఇదే క్రమంలో వినూత్నంగా చావుదెబ్బ తినాలని తెలుపుతూ సిరియాలో వెనకడుగు వేశారని అలాగే ప్రస్తుతం దేశంలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాత్రం ఈ ఓటమిని నేటికీ అంగీకరించేందుకు సిద్ధపడ కుండా 2011 సంవత్సరంలో ఒసామా బిన్ లాడెన్ హతమార్చడం లో మా లక్ష్యం నెరవేరిందని భేషజాలకు పోతున్నాడని , 2011లోనే తమ లక్ష్యం నెరవేరినట్లు అయితే 2021 వరకు ఆఫ్గాన్ దేశంలో అమెరికా నేతృత్వంలోని నాటో బలగాలు ఎందుకు ఉన్నాయనే ప్రశ్నకు మాత్రం ఆ దేశ అధ్యక్షుడు సమాధానం ఇవ్వలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. అమెరికా దేశం గత 20 సంవత్సరాలుగా అఫ్గాన్ దేశంలో తన కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరిచి ప్రజల ఆకాంక్షలు తొక్కి పడుతూ వచ్చిందని అయితే తాలిబాన్ల, ప్రజల ప్రతిఘటనతో దేశంపై పూర్తిస్థాయి పట్టు సాధించలేక పోయిందని తాలిబన్లకు వ్యతిరేకంగా చేసిన యుద్ధంలో అమెరికా ఒక కోటి 65 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, 2,322 మందికిపైగా సైనికులను కోల్పోయిందని ,అలాగే ఇతర నాటో సైనిక జరిగిన నష్టాన్ని కూడా కలిపితే ఈ సంఖ్య సుమారు నాలుగు వేలకు పైగా ఉంటుందని ఈ ఘర్షణలో సైనికులు క్షతగాత్రులు అయ్యారని, మరోవైపు అమెరికా నేతృత్వంలోని నాటో బలగాలు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ లలో జరిపిన దాడులలో రెండు లక్షల మంది ప్రజలు చనిపోయారని ,వేలాదిమంది దేశస్థానంతరం చెందడంతో పాటు విదేశాలకు కాందిశీకులుగా వెళ్లారని ఇంతటి విధ్వంసకాండ సృష్టించినప్పటికీ అది ప్రజలపై విజయం సాధించలేకపోయిందని ఇది ముమ్మాటికీ అమెరికా అవమానపరమైన ఓటమి అని పేర్కొన్నారు. అమెరికా మద్దతుతో అధికారంలో ఉన్న శిష్టవర్గాన్నీ (రాజకీయ సైనిక నాయకత్వం వారి అనుయాయులు) అమెరికాకు కీలు బొమ్మలు బొమ్మలుగా మాత్రమే చూశారని, దీనికితోడు వారితో సైనిక బలగాలు ప్రజలపై చేసిన కూడా ప్రజలకు ద్వేషం ఏర్పడి నాటో బలగాలు తాలిబాన్లను మట్టుబెట్టడం పేరుతో జరిపిన దాడుల్లో మహిళలు,పిల్లలు,వేలాది మంది ప్రజలు మరణించారని తెలిపారు. యుద్ధంలో వాస్తవంగా పరిశీలిస్తే ప్రభుత్వ సాయుధ బలగాల సంఖ్య తో పోల్చినప్పుడు తాలిబాన్ బలగాల సంఖ్య చాలా తక్కువే అని ప్రభుత్వం వైపు అమెరికా నేతృత్వంలోని నాటో సాయుధ బలగాలతో పాటు మూడున్నర లక్షల మంది నేషనల్ డిఫెన్స్ సెక్యూరిటీ ఫోర్స్ ఉన్నారని,తాలిబాన్ గెరిల్లాకు కేవలం 75 వేల మంది మాత్రమే ఉన్నారన్నారు. నేడు అమెరికాకు సంభవించిన ఓటమి ఛాయలు ఒబామా పాలన నాటికే కనిపించాయని అప్పటినుండే అఫ్గాన్ నుండి అమెరికా బలగాల తరలింపు విషయం ఎజెండాలోకి వచ్చిందని ఇందుకు అనుగుణంగా తదుపరి ఖతర్ దేశంలోని దోహా లో తాలిబాన్ లకు అమెరికా , రష్యా, చైనా, పాకిస్థాన్ దేశాలకు చెందిన ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతూ వచ్చాయని ఇదే దోహా ఈ ప్రక్రియలో తాలిబాన్లను కీలుబొమ్మ పాలనలో విలీనం చేసి వారి మధ్య శాంతిని నెలకొల్పాలని ఉద్దేశం కూడా ఉన్నప్పటికీ 2019 20 సంవత్సరంలో యు ఎస్ అధ్యక్షుడు ట్రంప్ అధికారులు తాలిబాన్లతో చర్చలు జరిపి 2021 నాటికి నుంచి తమ బలగాలను వెనక్కి నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేస్తూ ఈ నిర్ణయం వెనుక అమెరికా బలగాలు జరుగుతున్న నష్టాలు దేశంలో ఆర్థిక ద్రవ్య సంక్షోభం, అఫ్ఘాన్లో అమెరికా సైనిక బలగా

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

మంగళవారం 07-09-2021

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట,నేటిధాత్రి: దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే (అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలానికి చెందిన 59మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 58లక్షల 81వేల 496రూపాయలు విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిపి అన్నమనేని అప్పారావు, జడ్పిటీసి మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ ఆంగోత్ అరుణ, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు

తూళ్ల కుమారస్వామి, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఓట్ల కోసం కేసీఆర్ కొత్త నాటకాలు

- ఎడున్నరేళ్లలో దళిత, గిరిజనులపై దాడులు పెరిగినయ్
- అభివృద్ధి పేర అక్రమంగా భూములు లాక్కున్నరు
- ఆదివాసీల పోడు భూములు లాక్కుని అక్రమ కేసులు
- దళిత , గిరిజనులకిచ్చిన హామీల అమలు చేయని కేసిఆర్
- దళిత, గిరిజన దండోరా సమావేశంలో జగ్గారెడ్డి , సీతక్క

హన్మకొండ,నేటిధాత్రి: దళితబంధు మోసం చేసే పథకం దళితుల ఓట్ల కోసం కేసీఆర్ ఆడుతున్న కొత్త నాటకమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి అన్నారు. దళిత-గిరిజన ఆత్మ గౌరవ దండోరా సమావేశంలో భాగంగా సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 53వ డివిజన్ లష్కర్ సింగారం, నయీంనగర్ కూడలిలో హన్మకొండ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దళిత-గిరిజన ఆత్మ గౌరవ దండోరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఎ టి. జగ్గారెడ్డి , టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి , అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,ఎం.ఎల్.ఎ సీతక్క , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ దళిత-గిరిజన ఆత్మ గౌరవ దండోరా కో-ఆర్డినేటర్ బి. అయోధ్య రెడ్డి హాజారయ్యారు.అనంతరం రాష్ట్ర మంతటా దళిత బంధు పతాకాన్ని అన్ని కుటుంబాలకు అమలు చేయాలని మరియు అదే విధంగా రాష్ట్రంలోని గిరిజనుల కుటుంబాలకు కూడా ఈ పథకం ద్వారా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లష్కర్ సింగారం నయీం నగర్ హన్మకొండ నుండి హన్మకొండ తహసిల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దారుకు వినతిపత్రం అందించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మాట్లాడుతూ దళితబంధు మోసం చేసే పథకం దళితుల ఓట్ల కోసం కేసీఆర్ ఆడుతున్న కొత్త నాటకమని అన్నారు.దళితుల ఆత్మగౌరవంతో దళితుల మనోభావాలతో కెసిఆర్ నాటకం ఆడుతూ అళితులను వివిధ సందర్భాలలో అవమానిస్తూ వచ్చారని అన్నారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రెండు సంవత్సరాలు ఐకమత్యంగా కలిసి కట్టుగా పోరాడి కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. కేసిఆర్ పథకాలు ఎలా ఉన్నాయంటే కోడికి మసాల పెట్టి దూలానికి కట్టేసే విధంగా ఉన్నాయి. మనం ఆ కోడిని తినలేము. కే.సి.ఆర్. పథకాలు కూడా అలాగే ఉంటాయి అవి మనకు రావు పోవు అని ఎద్దేవా చేశారు.కొంతమంది తెరాస నాయకులకు బిజేపి నాయకులకు కొంతమంది పోలీస్ అధికారులకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పుడు అదే పోలీస్ అధికారులతో వారికీ బుద్ధి చెబుతామని అన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే గత ఏడేళ్ళుగా దళితులపై దాడులు పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారాలు , పరువు హత్యలు, ఆఖరికి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళితులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆదివాసీల పోడు భూములు లాక్కొని, ఇదేమని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేపిస్తుంద్రని మండిపడ్డారు.

ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల మీటింగ్‌లకు, ముఖ్యమంత్రుల, మంత్రుల కాన్వాయ్ కోసం కాళోజి విగ్రహం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి కేయుసి వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తే తప్పు లేదు కాని కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా 5 నిముషాలు మీటింగ్ పెడితే వీళ్ళు అభ్యంతరం చేస్తున్నారని అన్నారు. కొంతమంది పోలీస్ అధికారులు అధికార ప్రభుత్వనికి అనుకూలంగా పనిచేస్తున్నారని పెర్కోన్నారు.ఈ ఏడున్నర సంవత్సరకాలంలో ఏ రోజైన కేసిఆర్ అంబేద్కర్‌కు, మహాత్మా జ్యోతి రావు పులే చిత్రపటాలకు పూలమాల వేయడం చూసారా అని అన్నారు.మరి పశ్చిమ ఎంఎల్ఎ వినయ్ భాస్కర్‌ని ఒకటే అడుగుతున్నాన మరి ప్రతి ఒక దళిత గిరిజన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇస్తారా ? రాజీనామా చేస్తారా ? రాజీనామా చేస్తే ఎన్నికలు వస్తాయి ప్రతి ఒక కుటుంబానికి 10 లక్షలు వస్తాయన్నారు.దళితులకు 3 ఎకరాలు , దళితులను ముఖ్యమంత్రి చేస్తా అని 100 హామీలు ఇచ్చిండు. ఒకటైన నెరవేర్చడా అని ప్రశ్నించారు.ఈ ఏడున్నర సంవత్సర కాలంలో డబల్ బెడ్‌రూమ్‌లు ఎవరికైనా ఇచ్చిండా? కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఇందిరమ్మ ఇండ్లు మనం గౌరవంగా చెబుతామన్నారు.ఆరోగ్యశ్రీ అమలు చేయకుండా దళితులు, పేదవారికి వైద్యానికి దూరం చేశారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసివుంటే దళితులు, గిరిజనలుకు రిజర్వేషన్ కోటా కింద దాదాపు ముఫ్పై వేల ఉద్యోగాలు వచ్చేవి. కానీ భర్తీలు చేయకుండా పేదవారిని ఇంకా పేదరికంలోకి నెట్టారన్నారు.భూములు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేరుతో దగా చేశారు. విద్యలేదు, వైద్యం లేదు, ఉపాది లేదు, ఆస్తి లేదు, ఆత్మ గౌరవం లేదు..మరి టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఎలా అవుతుందని ప్రశ్నించారు.

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించి తీసేసిన ఘనత మీదే కదా కేసిఆర్ ? కారణం లేకుండా క్యాబినెట్ హెూదాలో ఉన్న ఒక దళిత మంత్రిని ఎందుకు తీసేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం వాస్తవం కాదా? అన్నారు. గడిచిన 7న్నర సంవత్సరాలలో ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎక్కడ ఖర్చు చేసారో చెప్పాలన్నారు. ఏడేళ్ల కాలంలో దళితులకు- గిరిజనులకు ఒక్క పైసా కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ పాలనలో దళిత- గిరిజనులు విద్య, ఉద్యోగాలకు దూరమయ్యారని అన్నారు.

ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ గరిష్ట భూపరిమితి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది పేద ప్రజలకు భూమి పంచి వారికి ఆస్తి ఇచ్చి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు.కానీ నేడు కేసీఆర్ సర్కార్ హరితహారం, హరితవనం , వైకుంఠ ధామాలు, కలెక్టర్ కార్యాలయాలు , పరిశ్రమల పేరు మీద పేదవారికి ఇచ్చిన అసైన్డ్ భూములని నష్టపరిహారం కూడా చెల్లించకుండా లాక్కుకున్నారు. పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్న అటవీ ప్రాంతాల ఆదివాసీల భూములని కూడా ధైర్జన్యంగా గుంజుకున్నారని ద్వజమెత్తారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం 2006లో అటవీ భూముల హక్కు చట్టాన్ని తీసుకొచ్చి గిరిజనులకు ఆదివాసీలకు భూమి చెందేలా మూడు లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చింది.కానీ కేసీఆర్ సర్కార్ ఏడేళ్ళుగా హక్కు పత్రాలు ఇవ్వకుండా వారికి అన్యాయం చేస్తూ ఆఖరికి పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు రైతు బంధుకు వర్తింప చేయలేదని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం గిరిజనలకు కూడా మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పింది. కానీ ఒక్కరికీ ఇవ్వలేదు.కనీసం జీవో కూడా విడుదల చేయలేదు. అధికారులని నియమించకుండా ఇంటిగ్రేటడ్ ట్రైబల్ డెవలప్ మెంట్ అథారిటీ (ఐటీడీఏ)లన్నీ పూర్తి నిర్వీర్యం చేసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎం.పి. సిరిసిల్ల రాజయ్య, పిసిసి సబ్యుడు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, వరంగల్ పార్లమెంట్ నుండి పోటి చేసిన అభ్యర్థి దొమ్మాటి సాంబయ్య, టిపిసిసి కార్యదర్శులు కొతపల్లి శ్రీనివాస్, మీసాల ప్రకాష్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరిలు బిన్నీ లక్ష్మణ్, జాలి కమలాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయుబ్, జిల్లా ఓబీసి డిపార్టుమెంటు చైర్మన్ మడిపల్లి కృష్ణ గౌడ్, జిల్లా %×మీఖజ% చైర్మన్ కూర వెంకట్, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళా, గ్రేటర్ వరంగల్ మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, టిపిసిసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తుల కవిత, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె శ్రీ రంగనాథ్, %చీఖ×% జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా మరియు నగర కాంగ్రెస్ నాయకులు, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే అరూరి

డెస్క్,నేటిధాత్రి: టీఆరెఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటుపై వర్ధన్నపేట మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 11తేదీలోగ గ్రామ, వార్డు మరియు అనుబంధ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. కమిటీల ఏర్పాటుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ప్రతీ గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల సమన్వయంతో గ్రామ, వార్డు మరియు అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అన్నమనేని అప్పారావు, జడ్పిటీసి మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ ఆంగోత్ అరుణ, ఆత్మ కమిటీ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,

పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న టిఆర్ఎస్ సర్కార్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిట్టపల్లిగణేష్

చిన్నకోడూర్ ,నేటిధాత్రి: రాష్ట్రం లోని అన్నీ నియోజక వర్గంలో దళితులకు దళిత బంధు పథకం అమలయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, దళిత బంధు సిద్దిపేట జిల్లా కోఆర్డి నేటర్ ఫయీమ్ స్పష్టం చేశారు. సోమవారం చిన్నకోడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళితబంధు ఆత్మ గౌరవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు

అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు దళిత ఆత్మగౌరవ సభ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేవలం ఉప ఎన్నిక నేపథ్యంలోనే హుజరాబాద్ లో ఓట్లు దండుకునేందుకే దళిత బంధు పథకానికి సీఎం కేసీఆర్ తెరలేపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని నియోజక వర్గాల్లో నాయకులు పర్యటిస్తారని దళితవాడలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో దళితులకు అడుగడుగునా అన్యాయమే జరిగిందని ఆరోపించారు. డబుల్ ఇళ్లు, ఉద్యోగాలు, మూడెకరాల భూమి ఇలా అన్ని విషయాల్లో అన్యాయం జరిగిందన్నారు.మళ్లీ దళితులను మోసగించేందుకు దళిత బంధు పథకాన్ని ముందుకు తీసుకువచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే దళిత బందు అమలవుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం,జంగింటి శ్రీనివాస్ టిపిసిసి కార్యదర్శి ప్రభాకర్ వర్మ ,రాష్ట్ర కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్,టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ,మహిళ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి ,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీ మల్లికార్జున స్వామి వారికి అన్నపూజ అలంకరణ

ఐయినవోలు,నేటిధాత్రి: శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా స్వామి వారికి అన్నపూజ అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు చైర్మన్ మునగాల సంపత్ కుమార్ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకుడు పాతర్లపాటి శ్రీనివాస్, వేద పారాయణదారు గట్టు పురుషోత్తమ శర్మ అర్చకులు మధు శర్మ నరేష్ శర్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన.హామీలు అమలు చేయాలి

ఐనవోలు,నేటిధాత్రి: మండలాన్ని. దళిత బంద్ లో చేర్చాలి లిసీపీఎండిమాండ్ .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కై ఉద్యమించాలని. వర్ధన్నపేట ఎస్సీ నియోజకవర్గం అయినా ఈ నియోజకవర్గంలో ఉన్న లిఅయినవోలు మండలాన్ని దళిత బందులో చేర్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. లింగయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా. తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేసి అనంతరం డిమాండ్తోకూడిన. వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగ.నినాదాలు .పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని కార్మిక హక్కులను కాలరాసే చట్టాల ఉపసంహరించాలని. అయినవోలు మండలం దళిత బందులో చేర్చాలని. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం లింగయ్య మాట్లాడు తూ బిజెపి అనుసరిస్తున్న విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్రస్థాయిలో ముప్పు వాటిల్లే పరిస్థితి ఉన్నదని అన్నారు వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసే మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిందని నిత్యావసర సరుకుల చట్టాన్ని తెచ్చి విపరీతంగా సరుకుల ధరలు పెంచుతుందని అన్నాడు .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను ఏడు సంవత్సరాల పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి ఉద్యోగ ఉద్యోగాలు నిరుద్యోగ భృతి ఇలాంటి ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని

లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లింగయ్యడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నారాయణ. చిరంజీవి. బొమ్మకంటి యాకయ్య రవిబాబు. లెంకల నరసయ్య పాల్గొన్నారు.

కడిపికొండలో ఘనంగా బోనాల పండుగ

కాజీపేట : వరంగల్ నగరంలోని 44 డివిజన్ పరిధిలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. బోనాల పండుగను దృష్టిలో పెట్టుకుని కాళోజి ఇంద్ర నగర్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. జాతరను విజయవంతం చేయడానికిఆదరించిన అధికారులకు మున్సిపల్ సిబ్బందికి డెవలప్మెంట్ కమిటీ కార్పొరేటర్కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం

లోడెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులుకేశవ రాజు కోటేశ్వర్, సంపత్ కుమార్ గౌడ్, దేవేందర్,రాజేందర్ గౌడ్,శంకర్ నాయక్,బిక్కు నాయక్,ర్యాకల సత్యం ఇలాసాగరం రామస్వామి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన: ఎంపీ మాలోతు కవిత

నల్లబెల్లి,నేటిధాత్రి: ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన రాంపూర్-మేడేపల్లి జంట గ్రామాల సుపరిచితుడు, రాజకీయ కురువృద్ధుడు, సుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలందించిన విడియాల రామారావు మృతి చెందగా ఆయన చిత్ర పటానికి మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆమె వెంట, జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, మెడేపల్లి రాంపూర్ గ్రామాల సర్పంచ్ లు చింతపట్ల సురేష్, తిరుపతి, ఎంపీటీసీ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలి

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చేపట్టి అమలు చేస్తున్న వివిధ గ్రామీణ అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు అంకితభావంతో, చిత్తశుద్ధితో కృషిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 57 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా పదోన్నతి పొందిన సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం భాద్యులు సోమవారం నాడు హైదరాబాదులోని ఖైరతాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో అమలు చేయబడుతున్న వివిధ గ్రామీనాభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీ అధికారులు, ఉద్యోగుల కృషివల్ల విజయవంతంగా అమలు అవుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రమోషన్ పొందిన అధికారులు, ఇతర అధికారులు అదే స్ఫూర్తితో మరింతగా పని చేసి క్షేత్రస్థాయిలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఆయన ఉద్బోధించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేశామని ఆయన అన్నారు.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భాస్కర్ రావు పరామర్శ

మిర్యాలగూడ,నేటిధాత్రి: మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో కొత్తపేట గ్రామ ఉప సర్పంచ్ ధనావత్ మంగమ్మ భర్త వీక్యా నాయక్ (70) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వీక్యా భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉప సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. టీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంగమ్మకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్ఎస్ నాయకులు ధీరావత్ స్మైలాబ్ నాయక్, ఎంపీటీసీ వీరా నాయక్, సర్పంచ్ శాంతి ప్రకాష్ నాయక్, తదితరులు వీక్యా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

తోటి సభ్యునికి ఆర్థిక సహాయం

వీణవంక నేటిదాత్రి వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాంపల్లి రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడడం జరిగింది అతని తోటి వీణవంక మండలం టెంట్ డెకరేషన్ సభ్యులు పరామర్శించి సంఘం తరఫున 17,500 రూపాయలను అందజేయడం జరిగింది. ఇందులో వీణవంక మండల టెంట్ డెకరేషన్ అధ్యక్షుడు పొన్నం రవి కుమార్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ రామ్ చంద్ర మౌళి ఎండి షఫీ ఎండి సలీం పా ష గాజుల రాజన్న గొల్లపల్లి రాజు ఎండి జావిద్ రాంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ బీమా సదస్సుకు ఆహ్వానం

మహాదేవపూర్-నేటిధాత్రి:-అమెరికా దేశంలో 2022 సంవత్సరం లో నిర్వహించనున్న అంతర్జాతీయ భీమా సదస్సు కాలేశ్వరం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కొండపర్తి సంపత్ సదస్సులో కు హాజరుకావాలని అంతర్జాతీయ సదస్సు నుండి ఆహ్వాన పత్రాన్ని పంపించడం జరిగింది. సోమవారం రోజున మండలంలోని కాలేశ్వరం గ్రామానికి చెందిన గత 16 సంవత్సరాలుగా కొండపర్తి సంపత్ ఎం ఐ సి ఏజెంట్ గా కొనసాగడం జరుగుతుంది ఎల్ఐసి సంస్థలు సంపత్ సేవలను గుర్తించిన సంస్థ ఇప్పటికే సంపత్ కు రెండుసార్లు అవకాశం దక్కించుకోవడం జరిగింది. ఇదే కాకుండా ఎల్ఐసి నుండి సంపత్ అనేక అవార్డులను కూడా తన ఖాతాలో వేసుకున్న ప్పటికీ ప్రపంచంలో ఉన్న బహుళ బీమా కంపెనీలు హాజరయ్యే అమెరికాలో 2022 సంవత్సరంలో నిర్వహించనున్న సదస్సుకు హాజరు కావడం కొరకు ఆహ్వానపత్రం రావడం ఎంతో ఆనందంగా ఉందని సంపత్ అన్నారు. సంపత్ కు అంతర్జాతీయ భీమా సంస్థల సదస్సులో ఆహ్వానపత్రం రావడంతో వారికి అభినందిస్తూ ఎల్ఐసి సంబంధించిన పలు శాఖల మేనేజర్లు సంపత్ కు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మారుమూల ఎల్ఐసి ఏజెంట్ గా కొనసాగుతున్న సంపత్ కు అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం రావడం ఎల్ఐసి కి ఎంతో గర్వకారణమని శాఖల మేనేజర్లు అభిప్రాయపడ్డారు

ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ షాప్ లో తనిఖీలు

♦ నాణ్యత ప్రమాణాలు కొరకు ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ నమూనా ల సేకరణ

మల్హారావు. నేటిదాత్రి మండలంలోని రుద్రారం కొయ్యూరు షాపులను తనిఖీ చేసిన ఏవో మంజు మహేష్ ఈ పాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకము చేయాలి ఎరువులు కొనడానికి వెళ్ళినప్పుడు ఆధార్ కార్డ్ తప్పక తీసుకువెళ్లాలి, అలా అయితే నే ఎరువులు కొనే అవకాశం ఉంటుంది. ఈ పాస్ మెషిన్ ద్వారా వచ్చిన బిల్లు ను తీసుకోవాలి. 20-20-0-13 అనే కాంప్లెక్స్ ఎరువుల ధరలు కేంద్ర ప్రభుత్వం అధీనం లో లేవు కనుక మే జూన్ మాసాలలో 1050 రూపాయలు ఉంది ఇప్పుడు ప్రస్తుత ధర ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ ప్రకారము 1050 రూపాయలుగా వున్నవి. యూరియా మరియు డి ఏ పి ధరలు మాత్రమే కేంద్ర ధర 1200 రూపాయలు గా ఉంది. కావున రైతులు గమనించగలరు. రైతులు అవసరం ఉన్నత మేరకే రసాయన ఎరువులు వాడాలి. వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు, ఉల్లి కొడు ఎక్కువ గా గమనించడం జరిగింది. ఉల్లికొడు, కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరత్రనెల్లిప్రోల్ అనే మందు ఎకరాకు 80 ఎమ్మెల్ పిచికారి చెయ్యాలి, లేదా లాంబ్డా సైహలోత్రిన్ అనే మందు 250 ఎమ్మెల్ పిచికారి చేసుకోవాలని ఒక ప్రకటనలో మహేష్ తెలిపారు

పట్టా లేని అన్ని రకాల భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలి

భూపాలపల్లి నేటి ధాత్రిజిల్లాలో రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ ,పోడు, పోరంబోకు దేవాదాయ భూములకు పట్టాలకు ఇళ్ల స్థలాల కు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు అమలు చేయాలని, ప్రాజెక్టు లో, రోడ్ల కింద, అన్నారం, మేడిగడ్డ, ఓసి ల లో భూములు కోల్పోయిన వారికి ఉపాధి ,నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి ధర్నా వద్దకు జెసి రాగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జెసి హామీ ఇవ్వడం జరిగింది దీంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇచ్చి రైతుబంధు అమలు చేయాలని, జిల్లా లో భూమి లేకున్నా అక్రమంగా పట్టాలు చేయించుకొని రైతుబంధు పొందుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, వారి పట్టాలు రద్దు చేయాలని, రైతు బంధు తిరిగి ప్రభుత్వం రికవరీ చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూములు దున్నుకొవడానికి ట్రాక్టర్లను అనుమతి ఇవ్వాలని,ఫారెస్ట్ వారు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై కేసులు పెట్టాలని అ భూములను ప్రజల నుంచి ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నా భూములను తిరిగి ఇవ్వాలి అని అని డిమాండ్ చేశారు. ఈ భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలని ,సింగరేణి తాడిచర్ల ,మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. మొగుళ్లపల్లి మండలం రంగాపురం నుండి చిట్యాల టేకుమట్ల మండల లో ఫోర్ లైన్ రోడ్ కింద భూములు కోల్పోయే రైతులకు మార్కెట్ విలువ ప్రకారం మూడు రెట్లు కలిపి నష్టపరిహారం ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధు రద్దు కాకుండా చూడాలని, అన్నారం మేడిగడ్డ బ్యాక్ వాటర్స్ గురైన నష్టపోయిన పంటకు ఎకరానికి 15 లక్షలు ఇవ్వాలని, జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు అక్రమంగా ఆక్రమించుకున్న రియల్ ఎస్టేట్ వారిపై కేసు పెట్టాలి. అట్టి భూమిని పేదలకు ఇవ్వాలని అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలని దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని హమాలి కార్మికులకు తాడు కాట్టు మామూలు ఇవ్వాలని, జిల్లాలో లేబర్ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలి. పోస్టు మార్టం సౌకర్యం ఏర్పాటు చేయాలి ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా నేపథ్యంలో పేదలందరికీ ప్రతి కుటుంబానికి నెలకు 7500 రూపాయలు అందించాలని, కేరళ రాష్ట్రం లో మాదిరిగా నిత్యావసర వస్తువుల తో ఆహార కిట్లు అవసరమైనవారికి అందించాలని, పెట్రోల్ డీజిల్ పెరుగుతున్న ధరలను అరికట్టాలని, రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని ఉపాధి హామీ చట్టం లో 200 పని దినాలను పెంచాలని చేయాలని కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయాలని, దళిత బంధు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, దళితులతో పాటు గిరిజనులు, మైనార్టీ వెనుకబడిన తరగతులందరికీ ఇవ్వాలని అని ఆయన డిమాండ్ చేశారు. పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామం ల పేరుతో దళిత ,గిరిజనుల భూములు గుంజు కోవడం అన్యాయమని తిరిగి వారికి ఇవ్వాలని అని వారు డిమాండ్ చేశారు ఇలాంటి సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు పడుతుంటే ఈ సమస్యను పరిష్కరించే లేకపోవడం మార్గమని ఆయన అన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొలం రాజేందర్ వెలిశెట్టి రాజయ్య కంపెటి.రాజయ్య బొట్ల చక్రపాణి సిహెచ్ రమేష్ గుర్రం దేవేందర్ దామెర కిరణ్ చింతల రజనీకాంత్ సూదుల శంకర్ చల్లా చంద్రరెడ్డి చేపూరి ఓదేలు పోలం శ్రీనివాస్ సదానందం తిరుపతమ్మ రాజమ్మ వీరితో పాటు 1000 మంది రైతులు పాల్గొన్నారు

టిఆర్ఎస్ వార్డ్ కమిటీ అధ్యక్షుడుగా రవీందర్ ఎన్నిక

భూపాలపల్లి నేటి ధాత్రి భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు (గడ్డి గాని పల్లి సెగ్గ%శీ%పల్లి) లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గండ్ర.వెంకట రమణారెడ్డి ఆదేశానుసారం వార్డు కమిటీ వేయడం జరిగినది. అధ్యక్షులు గోనే. రవీందర్ ఉపాధ్యక్షులు కొత్తపెల్లి. శంకర్ కార్యదర్శి రామయ్య సంయుక్త కార్యదర్శి జిముడ కోశాధికారి కార్యదర్శ జిముడా రామ్మూర్తి ప్రచార కార్యదర్శి లింగమూర్తికార్యవర్గ సభ్యులుద ర్గం.మల్లయ్యదుర్గం. తిరు పతిపొసగంటి .కొమురయ్యజిముడా. శంకర్కొండగొర్ల .లక్ష్మి వార్డుకు సంబంధించిన అనుబంధ కమిటీలను వేయడం జరిగినది. యూత్ విభాగం ,మహిళా విభాగం, విద్యార్థి విభాగం కమిటీలను ఏకగ్రీవంగా వేసి ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ సభ్యులుతాటి .అశోక్ అర్బన్ ప్రధాన కార్యదర్శి.కొత్త .హరిబాబు మున్సిపల్ వైస్ చైర్మన్.బండారి .రవి పార్టీ సీనియర్ నాయకులు.సిద్దు పార్టీ నాయకులు.మేకల. సంపత్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్.పైడి పల్లి. రమేష్ సీనియర్ నాయకులు.నాగుల. రాజిరెడ్డి. సీనియర్ నాయకులు.ఆకుల శ్రీనివాస్ పార్టీ నాయకులుబి. భరత్ కుమార్ చారి పార్టీ నాయకులు గోగు విజయ్ పాల్గొనడం జరిగినది.

ఉత్సవాలలో నిబంధనలు పాటించాలి

వేలేరు: నేటి ధాత్రి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ నిబంధనలను మండల ప్రజలు పాటించాలని స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ను నిర్వహించి వారికి వలు సూచనలు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...గణేష్ విగ్రహం పెట్టుటకు మీ సేవలో అన్ లైన్ ల పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డిజేలు పెట్ట రాదని,రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదని,విద్యుత్ అధికారుల అనుమతి తప్పని సరి అని గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యుల కు సూచించారు.గణేష్ మండ పాల వద్ద అల్లర్లు,గొడవలు,జరిగితే డయల్ 100 లేదా వేలే రు ఎస్ ఐ 8333935722 లేదా ధర్మసాగర్ సి ఐ 9440795225 కి ఫోన్ చేసి సహకరించాలని కోరారు.సమావేశంలో ఏ ఎస్ ఐ ఉమాకంత్,గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

టి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా రాజు

ఘన్పూర్ స్టేషన్:(జనగాం) నేటిధాత్రి,మండలంలోని తానేదార్ పల్లి టి.ఆర్.ఎస్. పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా కాంసాని రాజును ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మాజీ అధ్యక్షుడు చల్ల చందర్ రెడ్డి అధ్యక్షతన నూతన అధ్యక్షుడి ఎన్నిక జరగగా ఈ కార్యక్రమంలో బి. సి. సెల్ మండల కమిటీ నాయకులు మాచర్ల రఘురాములు, కె.జనార్ధన్,చల్ల అనిల్, మేకల ప్రవీణ్,పురుషోత్తం, రంజీత్, జైరాం, బాల్ రెడ్డి, కోలాట కళాకారులు నీల,విమల,వార్డు సభ్యురాలు భాస్కుల విమల,పార్టీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

●రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమిద్దాం.

● సిపిఎం నాయకులు సోమ సత్యం

పాలకుర్తి:(జనగామ) నేటిధాత్రి, కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించి రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకులు సోమ సత్యం, మండల కార్యదర్శి చిట్యాల సోమన్నలు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ విజయ భాస్కర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా దేశ సంపదను ప్రభుత్వరంగ సంస్థలను కట్టబెడుతున్నారని అన్నారు. అందులో భాగంగానే నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలను లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి అన్నారు. మరోవైపు దేశంలో నిరుద్యోగం పేదరికం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలన్నారు. అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్,కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి ఇవ్వాలని పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని అన్నారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు వేల్పుల కొమురయ్య, ఓగ్గుల కుమార్,వేల్పుల సాంబాజి, వేల్పుల కుమార్, బెల్లి సతీష్. ఓర్సు ధనమ్మ, బొమి శెట్టి కొమురయ్య. అనిల్. రవి తదితరులు పాల్గొన్నారు.

నవాబు పేటలో కరోనా వ్యాక్సిన్ క్యాంపు

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబు పేట గ్రామంలో సోమవారం రోజున ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సహకారంతో కరోన వ్యాక్సిన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి సాయి సుధా రత్నాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూకరోనా అంతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేసుకుని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ప్రజలకు పిలుపునిచ్చా రు. గత 20 నెలలుగా ప్రపంచమాన వాళిని అతలాకుత లం చేస్తున్న ముట్టుకుంటే అంటుకునే కరోనాను జయించా లంటే ప్రభు త్వాలు ఇచ్చే వ్యాక్సిన్ ను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత కూడా వైద్యుల సూచనల మేరకు ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, శానిటైజర్ తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ మురికి గుంటలు ఉండకుండా చూసుకోవాలని కోరారు. దోమల ఈగల వచ్చే మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులను అరికట్టాలంటే ఇంటి పరిసరాల చుట్టూ మురికి నీరు నిలువ ఉండకుండా తీసుకోవాలని, లేకుంటే దోమలు వృద్ధి చెంది మనకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుచరిత రెడ్డి, సూపర్వైజర్ సౌరిల, హెల్త్ అసిస్టెంట్ సాంబయ్య, ఏఎన్ఎంలు సుమలత, సంధ్య, స్వరూప, ఆశా వర్కర్లు కమల, సరోజన, లక్ష్మి, ఎంపీటీసీ సర్వ ఉమా, ఉప సర్పంచ్ సాద వనమ్మ, కారోబార్ బొమ్మ సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా పోలాల అమావాస్య

మహాదేవపూర్-నేటిధాత్రి:-మండలంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పోలాల అమావాస్య పండుగలు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. సోమవారం రోజున మండలంలోని 26 గ్రామాల్లో రైతులు అలాగే గ్రామస్తులు పోలాల అమావాస్య ఘనంగా నిర్వహించడం జరిగింది పోలాల అమావాస్య పర్వదిన సందర్భంగా మండలంలోని గ్రామాల్లో అధికశాతం రైతులు ఉండటంతో పోలాల అమావాస్య సందర్భంగా దేశానికి అన్నం పెట్టే రైతును నమ్ముకున్న అటువంటి ఆ పశువులను పెద్ద మొత్తంలో పూజా కార్యక్రమాల తో పాటు సంతానం ఆరోగ్య పంట అభివృద్ధి కొరకు కంద పూజలను సైతం నిర్వహించు కున్నారు. గత రెండు సంవత్సరాల నుండి పోలాల అమావాస్య కోవిడ్ కారణంగా రైతులు ఘనంగా నిర్వహించకపోవడం వారికి ఎంతో నిరాశ కలిగినప్పటికీ ఈసారి పోలాల అమావాస్య పండుగలో ఏలాంటి ఇబ్బందులు లేకపోవడం వలన రైతులు పెద్ద ఎత్తున ఆనంద పడుతూ పశువుల పూజలు వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లు పూజా కార్యక్రమాలు రైతులతో పాటు గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయాల్లో చేరుకొని దేవునికి నైవేద్యాలు పెట్టడం జరిగింది. అలాగే పోలాల అమావాస్య సందర్భంగా పలు విధాల వంటకాలను చేసి పశువులకు అందించి గ్రామాల్లో పోలాల అమావాస్యను కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.

భారీ వర్షానికి గ్రామాలు జలమయం

నెక్కొండ, నేటిధాత్రి: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని బంజేరుపల్లి మాటు పత్తిపాక , రెడ్ల వాడ , వెంకటాపురం, అప్పారావుపేట, సూర్య పెల్లి, చంద్రుగొండ, దీక్షకుంట , నాగారం, చెరువుల తో పాటు మండలంలోని అన్ని చెరువులు రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు నిండుకుండలా మరి పరవళ్లు తొక్కుతూ ఉండగా పలు గ్రామాల్లో కి వరద నీరు వచ్చి ఇండ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు. అంతేగాక మండలంలోని హరి చంద్ర నాయక్ గ్రామపంచాయతీ లోని సుమారు 30 ఇల్లు రాత్రి కురిసిన వర్షానికి జలదిగ్బంధంలో ఉండడం గమనార్హం. గ్రామ సర్పంచ్ వీరు నాయక్ ఇచ్చిన సమాచారం ఉమ్మడి గ్రామ పంచాయతీ అయినా ముదిగొండ గ్రామానికి చెందిన వర్షపునీరు తమ గ్రామం మీదగా వరద ఉధృతి పెరగడంతో ఇటు వ్యవసాయ పొలాలు చిలకల నుండి వచ్చే వరద తాకిడికి గ్రామంలోని 30 గృహాలు జలదిగ్బంధంలో ఉన్నాయని తెలిపారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి తమ గ్రామానికి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

నేటి ధాత్రి దుబ్బాక :దుబ్బాక మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో దుబ్బాక తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొంపల్లి భాస్కర్, బాలరాజ్,భాగ్యలక్ష్మి,సరోజన, సునంద,జ్యోతి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

07-09-2021 మంగళవారం

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : గ్రేటర్ కమిషనర్ ప్రావీణ్య

భారీ వర్షాల దృష్ట్యా బల్దియా అధికారులతో సమావేశమైన కమిషనర్

వరంగల్ ప్రతినిధి, నేటిధాత్రి : బల్దియాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని గ్రేటర్ కమిషనర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రధాన కార్యాలయంలో బల్దియా ఇంజనీరింగ్, శానిటేషన్, డి ఆర్ ఎఫ్ విభాగాల అధికారులతో సమావేశమై భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కార్యస్థానం వదిలి.వెళ్లకూడదని, ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికపుడు సానిటేషన్‌లో, స్టబ్ధత ప్రదేశాలను ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలన్నారు. %ణ=ళీ% బృందం చురుకుగా ఉండాలని, జల దిగ్బంధంలో ఇరుక్కున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వర్షాల వల్ల కూలిన గోడలు, పురాతన గృహాలు, చెట్లను వెంటనే క్లియర్ చేయాలన్నారు. సర్కిల్ కు 3 శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేసినట్లు, 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ బ్లాకేజీ లను క్లియర్ చేయాలని ఆదేశించారు.బల్దియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరు మరియు కంట్రోల్ రూమ్‌లో స్వీకరించబడిన ఫిర్యాదులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తు ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నాగేశ్వర్, ఎస్ ఈ సత్యనారాయణ , సి పి వెంకన్న, సిఎంహెచ్ ఓ రాజా రెడ్డి, డి ఎఫ్ ఓ కిషోర్, డెప్యూటీ కమిషనర్లు జోనా, రవీందర్, ఈ ఈ లక్ష్మరెడ్డి పాల్గొన్నారు..

ఆరోగ్య సమాజమే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ గోపి



వరంగల్ ప్రతినిధి,నేటిధాత్రి: అంగన్వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందాలని , అన్ని శాఖల అధికారులు భాగస్వాములు అయి ఆరోగ్య సమాజమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. గోపి అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిడబ్ల్యుఓ శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా పోషణ అభియాన్ టీం సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. గోపి మాట్లాడుతూ పోషక ఆహారం, ఆరోగ్యం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరిగే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా 0-6 వయస్సు లో వున్న పిల్లల లో పోషకా హార లోపాన్ని గుర్తించలన్నారు తల్లిపాల ప్రాముఖ్యత, గ్రామాలలో పెరటి తోటల పెంపకాలను ప్రోత్సహించాలని ముఖ్యంగా మహిళ తో పాటు మగవారికి లో అవగాహన కల్పించాలని, ప్రతి కార్యక్రమాన్ని సెంట్రల్ గవర్నమెంట్ dashboardలో రికార్డు చేయాలని, తాను ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తానని అన్నారు . ఇందుకోసం అన్ని డిపార్ట్మెంట్స్ కలసి గ్రామ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పిలుపును ఇచ్చారు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ కార్యక్రమంలో అయిన అధికారులు సమన్వయం గా,బాధ్యత యుతంగా పనిచేస్తేనే ఆ కార్యక్రమం విజయవంతం అవుద్దన్నారుగ్రామీణ ప్రాంతాలలో ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న సేవల పై ప్రజలలో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ హరి సింగ్ కోరారు .మహిళ సంఘాల కి రక్తహీనత పై అరోగ్య సలహాలు అందిస్తామని అలాగే జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ పోషణ మాసం సందర్భంగా పోషణ వాటికలు ఏర్పాటు చేసి తద్వారా పోషక ఆహారం లోపం లేకుండా చూస్తామని.ప్రభుత్వ నిబంధనల మేరకు ఇప్పటికే 14 శాఖలు భాగస్వామ్యంతో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ జిల్లాలో మెరుగైన సేవలు అందిస్తామని డిడబ్ల్యుఓ శారద కలెక్టర్‌కి తెలియజేశారు అనంతరం పౌష్టిక ఆహారం సూచనలకు సంబందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించినారుఈ సమావేశంలో పోషక అభియాన్ జిల్లా కో-అర్డినేటర్ కారీతిక్, డిపిఎ అనిత ,సిడిపిఓ లు శ్రీదేవి, భాగ్యలక్ష్మి, విద్య, హేమలత, ఉదయశ్రీ, ఆయుష్, డా'' దుర్గయ్య ఇతర జిల్లా స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరికి వాక్సిన్

డిఎంహెచ్ఓ డాక్టర్.కే.లలితా దేవి

వైద్య ఆరోగ్యవిభాగం,నేటిధాత్రి: కరొనా నియంత్రణలో వ్యాక్షినెషన్ కీలకమని కావున18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడ తప్పకుండా వ్యాక్షిన్ తీసుకోవాలని కాలేజీలు నడుస్తున్నందున ప్రతి స్టుడెంట్ వ్యాక్షిన్ తీసుకొవాలని డి ఎం హెచ్ డాక్టర్ .కే . లలితాదెవి విజ్ఞప్తి చెసారు .గ్రామాల్లొని ప్రజలందరు ఎలాంటి అపొహలకు లొనవకుండ 100 శాతం వ్యాక్షిన్ తీసుకొవాలన్నారు . అన్ని ఆరొగ్య కెంద్రాల్లొ వ్యాక్షిన్ అందుబాటులొ ఉందన్నారు. . సెప్టెంబర్ 6,7 రొజుల్లొ హనుమకొండ జిల్లాలొని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరొగ్య కేంద్రాల్లొ (బోదగుట్ట మినహా) కోవిషీల్డ్ మొదటి డోసు మరియు రెండవ డోసు (మొదటి డోసు తీసుకొని 98 రొజులు పూర్థి ఐన వారికి మాత్రమె)టీకా ఇవ్వబడుతుందని ,అలాగె కోవాక్సిన్ (కేవలం రెండవ డొసు వారికి మాత్రమె) బోడగుట్ట పట్టణ ఆరొగ్య కెందం ,లొఇవ్వబడుతుందని బుధవారం వ్యాక్సినేషన్ ఉండదని డిఎంహెచ్ఓ.డాక్టర్.కె. లలితా దేవి తెలియచెసారు. కావున ప్రజలు మాస్కు దరించి ,భౌతిక దూరం పాటించి టీకా తీసుకొవాలన్నారు.వ్యాక్షిన్ ప్రతిఒక్కరు తీసుకుంటె కొవిడ్ నుండి రక్షణ లభిస్థుందన్నారు

భద్రకాళి అమ్మవారి దర్శించిన మంత్రి

వరంగల్ ప్రతినిధి,నేటిధాత్రి: వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిది గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానా ని ఈ రోజు ఉదయం తెలంగాణా రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖమాత్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ కుటుంబ సమేతంగా సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ ఆలయ ప్రధానర్చకులు, అధికారులు పూర్ణ కుంభతో ఘన స్వాగతం పలికారు.ముందుగా జగద్గురు ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతి దర్శించిన అనంతరం ఆలయం లోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.పూజనంతరంఆలయం మహా మండపంలో ఆలయ ప్రధానర్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యమునా వేదపాఠశాల అధ్యాపకులు శ్రీ తాతభట్ల నరసింహశర్మ, వేదపండితులు ప్రదీపకుమార్ శర్మ,వేదవిద్యార్థులు అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబంది హరినాథ్, అశోక్, కృష్ణ, శ్యామ సుందర్‌తదితరులున్నారుజి

వినాయక మండపం నిర్మాణానికి పూజ

కరీమాబాద్,నేటిధాత్రి: కరీమాబాద్ లోని రామస్వామి గుడి వద్ద శ్రీ నవ యువ చైతన్య యూత్ అసోసియేషన్ వారు నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో షెడ్ నిర్మాణం కి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కొండబత్తిని వీరయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్సరం కు కూడా ఉత్సవాలును కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమములో కమిటీ గౌరవ అధ్యక్షులు ఏబారే పండరినాథ్, అధ్యక్షులు వీరయ్య, లింగమంతుల రఘునాథ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కరిమాబాద్,నేటిధాత్రి: 40 వ డివిజన్ లోని శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ లో టీచర్స్ డే సందర్భంగా మన మాజీ రాష్ట్రపతి సర్వపెల్లి రాధ కృష్ణన్ చిత్ర పటానికి పూల దండ వేసిన 40 వ డివిజన్ కార్పొరేటర్ పాఠశాల పాలక వర్గ అధ్యక్షుడు మరుపల్ల రవి ఉపాధ్యాయులఅందరికి శాలువా లు కప్పి సన్మానించి పెన్నులు బహుకరించారు ఇట్టి కార్యక్రమం పాఠశాల హెచ్ ఎం సి హెచ్ సోమ శేఖర్ ధ్యక్షత జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల పాలక వర్గ కార్యదర్శి ఎర కోటేశ్వరరావు,సభ్యులు అన్న యాదగిరి టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజల మనిషి కందుకూరి కాంతయ్య

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: ప్రజా సేవే పరమావధిగా భావించిన ప్రజల మనిషి కందుకూరి కాంతయ్య సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే ఆరూరి రమేష్అన్నారు. హన్మకొండ మండలం గోపాలపురంలో కందుకూరి కాంతయ్య చంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ సర్పంచ్ కందుకూరి కాంతయ్య విగ్రహాన్ని ఆయనతోపాటు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన రెండు దశాబ్దాలకు పైగా పనిచేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని రమేష్ అన్నారు. స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి ఘంటా నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సయ్యద్ ఉమర్ పాషా, కందుకూరి పూర్ణచందర్, రమేష్ కుమార్ ,దూలం రాజేందర్ ,ఉమేష్ పాషా, జగ్జీవన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు నూతన సర్వీసు నిబంధనలు రూపొందించాలి

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి : డిటీఎఫ్ డిమాండ్

వరంగల్ ,ప్రతినిధి,నేటిధాత్రి: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఖిలావరంగల్ మండల శాఖ సర్వసభ్య సమావేశం వి. ఎస్.ఉమేష్ ఖన్నా అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల రంగశాయి పేట లో జరిగినది. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు పాల్గొని మండల సర్వసభ్య సమావేశంను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు మాట్లాడుతూనూతన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా జీవో నంబర్ 124 తేదీ 30-8-2018 ద్వారా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లోని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయ పోస్టులను లోకల్ క్యాడర్ గా ప్రకటించి జిఓలు 255,256, 257 లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినందున, జిఓ 158 ద్వారా మల్టీ జోనల్ పోస్టులుగా వర్గీకరించబడిన డిప్యూటీ డిఈఓ, బిఈడి కళాశాల లెక్చరర్ తదితర పోస్టులకు ప్రభుత్వ, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతి అవకాశం కల్పిస్తూ విద్యాశాఖ గెజిటెడ్ సర్వీసు నిబంధనలు రూపొందించాలి. గత ఆరేళ్ళుగా నిలిచిపోయిన పదోన్నతులను, పదేళ్ళుగా ఎదురు చూస్తున్న అంతర్జిల్లా బదిలీలు వెంటనే చేపట్టాలని డిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు డిమాండ్ చేశారు. తదనంతరం మండల శాఖకు ఎన్నికల అధికారి గా కందుకూరి దేవదాసు, పరిశీలకులుగా కట్కూరి శ్రీనివాసులు పాల్గొని ఖిలావరంగల్ మండల కమిటీని ఏకంగా ఎన్నుకున్నారు.ఖిలావరంగల్ మండల శాఖ అధ్యక్షులుగా ఎం. రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ ,జయశ్రీ , ప్రధాన కార్యదర్శిగా వి.ఎస్.ఉమేష్ ఖన్నా కార్యదర్శులుగా వి.రామస్వామి, జె. అంజయ్య , సూరయ్య ,జిల్లా కౌన్సిలర్లుగా కే.శ్రీనివాసులు, బి. అనిత , కె.నరసింహులు ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సతీష్ కుమార్, సభ్యులుగా జ్యోతి, పి.సాంబయ్య ఎన్నికైనారు.ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆదిరెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ కుదుర్చుకునేందుకు లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నంది కొండనర్సింగ రావు .

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో 11 తేదీ రోజున జాతీయ లోక్ అదాలత్ నునిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జ్ ప్రధాన న్యాయమూర్తి నందికొండ నర్సింగ్ రావు తెలిపారు.వివిధ కోర్టులలో మరియు ఇతర మండలాలలో గల నర్సంపేట , ములుగు , మహబూబాబాద్ , జనగామ , పరకాల మరియు తొర్రూరు కోర్టులలో నిర్వహించ బడునని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కరోనా జాగ్రత్తలు పాటిస్తూ , నేరుగా కోర్టు ప్రాంగణంలో లేదా వర్చువల్ సమావేశం ద్వారా గానీ పరిష్కరించే విధంగా వసతులను సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కక్షిదారులు తమ వీలునుబట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్ , సివిల్ కేసులు భూ తగాదాల కేసులు , మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు , తగాదా కేసులు , బ్యాంకు , చెక్ బౌన్స్ , ఎలక్ట్రిసిటీ , చిట్ ఫండ్స్ , ఇన్సూరెన్స్ కేసులు , ఎక్సైజ్ కేసులు , విద్యుత్ చోరీ మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.కావున సెప్టెంబర్ , 11 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి , తమ తమ కేసులను పరిష్కరించుకునే విధంగా మీడియా ప్రతినిధులు , పత్రికా ప్రతినిధులు తమ వంతుగా పత్రికల ద్వారా , మీడియాల ద్వారా తెలియజేసే ప్రయత్నం చేయాలని కోరారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి , రాజీ కుదుర్చుకుని , కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేస్తున్నాం . రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోవిడ్-19 నిబంధనలను తప్పనిసరిగా పాటించి , కోర్టులకు నేరుగా గానీ , వర్చువల్ గానీ హాజరు కావాలని తెలియజేస్తున్నాము . కోర్టులను నిర్వహించే థర్మల్ టెస్టులకు హాజరై , సానిటైజర్ , మాస్కులను ఉపయోగించుకోవాలి .ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులతో , పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ , ఎక్సైజ్ శాఖ అధికారులతో , ఇన్సూరెన్స్ అధికారులతోనూ న్యాయవాదుల తోనూ , బ్యాంకు మరియు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం . ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1447 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేస్తున్నాము . వీటిలో ఇప్పటివరకు సుమారు 1200 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం . వీటిలో క్రిమినల్ -1119 , ఎన్.ఐ. యాక్ట్ -92 , బ్యాంక్ రికవరీ -02 , ఎం.ఎ.సి.టి .. 108 వివాహ సంబంధిత -31 , ల్యాండ్ ఆక్విజిషన్ -4 , అదర్ సివిల్ -91 (EP - 54 , Decl . - 05 , Money - 20 , P.Inj - 08 , Title : 04) జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా సుమారు 25 బెంచీలు , వరంగల్లో - 12 , నర్సంపేట -1 , పరకాల -2 , జనగామ -4 , మహబూబాబాద్ -3 , ములుగు -2 , తొర్రూరు -1 బెంచీలను ఏర్పాటు చేయుటకు నిర్ణయం జరిగింది . పరిష్కరించే కేసుల సంఖ్యను బట్టి బెంచీల హెచ్చుతగ్గులు ఉంటాయని గమనించగలరు . జులై 10 వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 3447 కేసులను పరిష్కరించామని గుర్తు చేస్తున్నాం . ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అవడంలో వివిధ జిల్లాల కలెక్టర్లు , పోలీస్ అధికారులు , ప్రభుత్వ శాఖల అధికారులు , న్యాయవాదుల పాత్ర మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయం అని చెప్పవచ్చును . లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ , సందేహాలకైననూ , ఏదేని న్యాయ సహాయంకు అయిననూ న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి , ఉచిత న్యాయ సలహాలు , సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తున్నాం , ఈ కార్య క్రమంలో రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.శైలజ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.వీ.మహేష్ నాథ్ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: రాబోయే ఇరవై నాలుగు గంటలలో భారీ వర్షాలు పడతాయని వాతవరణ శాఖ హెచ్చరించడం తో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు వెళ్లకుండా ఉండాలని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.కలక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని ,ఇందుకోసం కలక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-1115 ని కేటాయించినట్లు తెలిపారు.అధికారులు ఎవరూ హెడ్క్వార్టర్లను వదిలివెళ్ళరాదని,సెల్ ఫోన్లు స్విచ్చాఫ్ చేయరాదని ఆయన ఆదేశించారు.

అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్ గోపి

వరంగల్ ,నేటిధాత్రి: భారీ వర్షాల పట్ల అన్నీ శాఖల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గోపీ తెలిపారు..ఎడతెరిపి కురుస్తున్న వర్షాల వల్ల జరిగే ప్రమాదాలను,ప్రజలకు కలిగే అసౌకర్యాలను జిల్లా యంత్రాంగానికి తెలిపేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు భారీ వర్షాల నేపద్యంలో వాగులు వంక లు పొంగి పొర్లుతున్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా, బయటికి రాకుండా చూడాల న్నారు..రెవిన్యూ ,పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలకు సంబందించిన మండలస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ ప్రజలకు అందుబా టులో ఉండి ఏమైనా సమస్య లు ఎదురైతే యుద్ధ ప్రాతిపదికన స్పందించాలన్నారు..ఎక్కడైనా కాలనీ లు జలమయం అయితే సంబంధిత బాదితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. .కరెంట్ స్థంబాల పట్ల ప్రజలు జాగ్రత్త గా ఉండాలని,వర్షం పడుతున్న సమయంలో వాటి పరిసరాల్లోకి ప్రజలు వెళ్ళొద్దని సూచించారు..చెరువులకు గండి పడితే రోడ్ లు ధ్వంసం అయ్యే ప్రమాదం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టి,ఏదేని చెరువు గండి పడే పరిస్థితి కనిపిస్తే తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకోని, యుద్ధ ప్రాతిపాది కన మరమత్తు చర్యలు చేపట్టాలన్నారు. .వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడలన్నా రు..శిథిలావస్థ ఇండ్లలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కూలిపోయే ప్రమాదం ఉన్న ఇండ్లలో నివసించే ప్రజల ను పునరా వాస కేంద్రాలకు తరలించాలని అన్నారు.ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు..అత్యవసరం అయితే తప్ప బయట కు రావద్దని... ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,ప్రజలు తమకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఈ క్రింది నెంబర్ల కు 9154252937, 1800 425 3424 ఫోన్ చేసి వెంటనే సహా యాన్ని పొందవచ్చన్నారు..కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు

ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా రాజు కుమార్

చిట్యాల, నేటిధాత్రి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన వేల్పుల రాజు కుమార్ ను ఏబీవీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్గా నియమించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారుఈ నెల 1,2,తేదీల లో కరీంనగర్ లో జరిగిన ప్రాంత అభ్యాస వర్గ లోచిట్యాల మండల కేంద్రనికు చెందిన వేల్పుల రాజు కుమార్ నీ ఏబీవీపీ భూపాల పల్లి జిల్లా కన్వీనర్ గా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరిపల్లి శంకర్ గారు మరియు ప్రవీణ్ రెడ్డి గారు నియమించడం జరిగింది , రాజు కుమార్ గారు గతం లో చిట్యాల మండల కన్వీనర్ గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ,ఉమ్మడి వరంగల్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గా అనేక కార్యక్రమాలు చేస్తూ విద్య రంగ సమస్యలు పరిష్కరించడం జరిగింది ..ఈ సందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో బాధ్యతను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కు ప్రాంత ప్రముకు మసాడి బాబు రావు గారికి ,జాతీయ కార్యవర్గ సభ్యులు అంబల కిరణ్ గారి కి ,వర్కింగ్ కమిటీ మెంబర్ కొడారి మల్లికార్జున్ గారికి కృతజ్ఞలు తెలుపుతూ జిల్లా ల ఏబీవీపీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు..

గెల్లు శ్రీనివాస్ ని అధిక మెజార్టీ తో గెలిపించాలి

తెలంగాణ మళి దశ ఉద్యమం లో ఉస్మానియా యూనివర్సిటి లో కీలక పాత్ర పోషించిన గెల్లు శ్రీనివాస్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని టీఆర్ఎస్ యూత్ నాయకులు పెర్క రమాకాంత్ అన్నారు. కన్నూర్ గ్రామంలో పెర్క రమాకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రమాకాంత్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తూ కారు గుర్తు కి ఓటు వేసి టీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలని ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, రైతు బందు, రైతు భీమా, ఆసరా పింక్షన్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇలా అనేక పథకాల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో సంతోషాలు నింపాయని అలాగే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బందు పథకం ద్వారా దళితులు ఆర్థికంగా ఎదుగుతారని ఇప్పుడు యావత్ దళిత జాతి సంతోషంగా ఉన్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ గారే అని దానికి ప్రతిఫలంగా దళితులు అందరూ ఐకమత్యంగా టిఆర్ఎస్ కి ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో యువజన నాయకులు పెర్క కళ్యాణ్, మంద తిరుపతి, పెర్క భాస్కర్, వినేష్, రాహుల్, మనోజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

కుటుంబాన్ని పరామర్శించిన ఓసి జాతీయ అధ్యక్షుడు

వీణవంక నేటిదాత్రి.వీణవంక మండల ఇప్పపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్,మాజీ మంత్రి వర్యులు ఈటల రాజేందర్ గారి %బూా% ఎనగంటి నరేశ్ గార్ల తండ్రి ఎనగంటి మల్లయ్య గారు హఠాన్మరణం చెందగా మండల ఓ సి ఐ కా స జాతీయ అధ్యక్షులు పొలాలు రామారావు మండల అధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షులు మూల పుల్ల రెడ్డి గార్లతో కలిసి వారి నివాసంలో కలిసి పార్టిక దేహానికి నివాలులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది మల్ల రెడ్డి,పత్తి కొండాల్ రెడ్డి గాదె రమణా రెడ్డి,నాగిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట-నేటిధాత్రి: నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్ అన్న తుమ్మల స్వామి అనారోగ్యం తో మృతి చెందగా వారి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ చెన్నరావు కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ అమీనాబాద్ సర్పంచ్ సిద్దేన రమేష్ నన్నెబొయిన రమేష్ నాయకులు భాస్కర్ రమేష్

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

చిట్యాల,నేటిధాత్రి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోనిమండలప్రజలకు తెలియజేయునది ఏమనగాఈ నెల 11 వ తారీఖున జె. ఎఫ్. సి. ఎమ్ .పరకాల కోర్టులో "మెగా లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుంది కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చిట్యాల ఎస్సై ఉమ్మడి వీరభద్ర రావు ఒక ప్రకటనలో తెలియజేశారు కాబట్టి మీ మీద కానీ మీకు తెలిసిన వాళ్ల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరై నట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడును.. అది ఎస్సై గారు తెలపడం జరిగింది ఈ యొక్క కేసులు అనగాయాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు ,చిట్ఫండ్ కేసులు,.భూతగాదాలుకు సంబంధించిన కేసులు,వివాహబంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైన ఈ ఏడు రకాల కేసులను ఈ యొక్క లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటిప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు..దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని చిట్యాల పిఎస్ కు అప్రోచ్ కావాలి అని సీఐ వెంకట్ గౌడ్, ఎస్సై వీరభద్ర రావు, కోర్టు కానిస్టేబుల్ తెలియజేశారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లుచిట్యాల సర్కిల్ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్94409 046 80,చిట్యాల సబ్ఇన్స్పెక్టర్ఆఫ్ పోలీస్ఫోన్ నెంబర్ 944090 4681 పోలీస్ కానిస్టేబుల్ ఫోన్ నెంబర్ 8919525257,లకు సంప్రదించగలరు చిట్యాల మండల ప్రజలను కోరినారు

మంద కృష్ణను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

భీమదేవరపల్లి నేటిదాత్రి :లి గత కొద్ది రోజుల క్రితం శ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలోని సుప్రీంకోర్టులో బాత్రూంలో లో జారిపడితే కాలు విరిగింది ఢిల్లీ అపోలో హాస్పటల్ లో ఆపరేషన్ పూర్తి చేసుకొని పూర్తి చేసుకుని ఢిల్లీ నుండి హైదరాబాద్ తన నివాసం కి రావడం జరిగింది మంద కృష్ణ మాదిగఆరోగ్యపరిస్థితిని తెలుసుకోవడానికి భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్లా వెంకటస్వామి మాదిగ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి వరంగల్ అర్బన్ జిల్లా నాయకులు తాళ్లపల్లి మధుకర్ భీమదేవరపల్లి మండలం ఇన్చార్జి రవీందర్ తాళ్ల పెల్లి ప్రతాప్ గిన్నారపు సురేష్ సుంచు రమేష్ తదితరులు వెళ్ళినారు.

టిఆర్ఎస్ అనుబంధ గ్రామ కమిటీలు ఎంపిక

చిట్యాల నేటిదాత్రి జయశంకర్ భూపాలపల్లిజిల్లా. చిట్యాల మండలంలో సోమవారం రోజున శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాలతో, టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలోభాగంగాదూత్ పల్లి,లక్ష్మీ పురం తండా, ఒడితల గ్రామాలలో నూతన గ్రామ కమిటీ, యూత్ కమిటీ, మహిళ కమిటీలు చిట్యాల మండల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.నూతన కార్యవర్గాన్ని స్థానిక గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన వారికిచిట్యాల మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అరపెల్లి మల్లయ్య నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి సీనియర్ నాయకుడు చింతల రమేష పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎరుకొండ గణపతి, వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు సర్పంచ్ లు పులి వెంకటేష్, జవహర్, కర్రె మంజుల అశోక్ రెడ్డి, పువ్వాటి రాణి వెంకన్న,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షుడు జంబుల తిరుపతి, యూత్ మండల అధ్యక్షుడు జన్నే యుగంధర్ డైరెక్టర్ అజ్మీరా రాజు,ఒడితల ఆలయ కమిటీ చైర్మన్ కత్తి సతీష్, మాజీ చైర్మన్ మెరుగు నాగేందర్, నాయకులు మ్యాదరి రామచందర్, రాసురి మోహిలి, లక్కాకుల నారాయణ, లక్కాకుల సహదేవ్, పువ్వాటి వెంకట్రావ్, బండారు వైకుంఠం,నన్నుట రాజయ్య, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

దళిత గిరిజన ఆత్మగౌరవ సభ

సిరిసిల్ల జిల్లా, నేటిధాత్రి: ఇల్లంతకుంట మండలం తాళ్ల పెల్లి గ్రామంలో పత్తికుంట పల్లె,సోమారంపేట గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరిగి వివరించారు. ప్రతి దళిత కుటుంబం గడప గడపకు వెళ్లి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు వివరిం చడం జరిగింది ఏ ఒక్క గ్రామంలో కూడా మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు చదువుకున్న పిల్లలకు నిరుద్యోగ భృతి ఏది కూడా అందడం లేదని ప్రజలు అన్నారు వచ్చే ఎలక్షన్లలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని కర్రు కాల్చి వాత పెడతామని ప్రజలందరూ ఏక తాటిపై నిలబడి తప్పకుండా ఈ ప్రభుత్వానికి చమరగీతం పాడుతా మని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసులు వెంకటి మండల కార్యదర్శి వల్లెపు రజినీకాంత్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జమాల్ మండల జనరల్ సెక్రెటరీ నేత బాబు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జుట్టు నగేష్ కొల్లాపురం అనంతగిరి సీనియర్ నాయకులు ముత్యాల మల్లారెడ్డి పోతరాజు రాజు తిరుపతి రెడ్డి రాజు రాజయ్య రమేష తడకపల్లి చంద్రయ్య శ్రీ కాంత్ అరుణ అశోక్ పోశయ్య గుమ్మటాలు నరసింహారెడ్డి నరేష్ శంకర్ లక్ష్మణ్ శంకర్ మల్లవ్వ లచ్చవ్వ రాజుల పూజ మైసమ్మ గంగవ్వ తదితరులు పాల్గొనడం జరిగింది

గండిని పరిశీలించిన అధికారులు

కొత్తగూడ, నేటి ధాత్రి.మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కార్లయి గ్రామంలోని ని పాత చెరువు చెక్ డ్యాం కు గండి పడింది. ఈ విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరిగేషన్ ఏ అనూష తాసిల్దార్ చందా నరేష్ ఆర్ ఐ విజేందర్ వెళ్లి పరిశీలించారు . ప్రస్తుతం ఎలాంటి మరమ్మతులు చేయడం కుదరదని గత సంవత్సరం ఎస్టిమేషన్ పంపించిన కానీ నిధులు మంజూరు కాలేదు అని వచ్చే సంవత్సరం పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో రైతు మృతి

పర్వతగిరి.నేటిదాత్రి :వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం లో అన్నారం షరీఫ్ దుప తండ కు చెందిన రమేష్ (35) సంవత్సరాలు వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల ప్రాంతంలో బోరు స్టార్టర్ కాడ షార్ట్ సర్క్యూట్ కావడంతో మృతి చెందాడు అదేవిధంగా మృతి చెందిన రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ తండా వాసులు బాధ వ్యక్తం చేశారు.

అథ్లెటిక్స్ లోగో ఆవిష్కరణ

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిదాత్రి:హనుమకొండ, నక్కలగుట్ట లోని హరిత కాకతీయ హోటల్ లో 60వ జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ లోగోను అవిష్కరించిన ప్రభుత్వ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్,సీపి తరుణ్ జోషి, కలక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,క్రీడా శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

చెన్నారావుపేట-నేటిధాత్రి: మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కారోనా వ్యాధి నివారణ జాగ్రత్తలు పాటిస్తూ గణేష్ మండపాలు,విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెన్నారావుపేట ఎస్ఐ రవి తెలిపారు. మండపాల నిర్వహలు ,కమిటీదారులు అనుమతి పొందడానికి మండపాల యొక్క అన్ని వివరాలతో పోలీసు వెబ్ సైట్ నందు ఆన్లైన్లో దరకాస్తూ కింద తెలిపిన వెబ్సైటు లో %http:policeportal.tspolice.gov.in/index%. చేసుకోవాలని అన్నారు . ఆన్లైన్ నందు వచ్చిన దరఖాస్తులను సి ఐ పరిశీలించి అనుమతి నిమిత్తం ఏసీపీ కి పంపడం జరుగుతుంది. అట్టి దర కాస్తును పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే ఏసీపీ అనుమతులు మంజూరు చేస్తారని లేనిచో దరఖాస్తును తిరస్కరించడం జరుగుతుందని అన్నారు.అనుమతి పత్రాన్ని గణేష్ మంటపలా నిర్వహణ కమిటీదారులు విదిగా మంటపాల్లో విగ్రహం దగ్గర, విగ్రహ నిమజ్జనం అయ్యేంతవరకు అతికించాలి.పత్రాన్ని నిమాజ్జనం అయ్యేవరకు ప్రతిరోజూ పరిశీలించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో అందరూ కలసి ఒకటే విగ్రహం పెట్టె విధంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.దరఖాస్తుదారులకు సూచనగణేష్ మంటపలా నిర్వహణ కమిటీదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు కింది పత్రాలను పోలీసు స్టేషన్ నందు సమర్పించాలి

అధికారులతో సమీక్ష సమావేశం

కూకట్పల్లి నేటిధాత్రి, సోమ వారం రోజు వినాయకచవితివేడుకలు ప్రారంభమవుతున్న. నేపథ్యంలోనిమజ్జనానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో అన్ని శాఖల అధికారులతో ఐడీల్ చెరువు వద్ద పర్యవేక్షించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్ మమత, కార్పొరేటర్ పగుడల శిరీష్బాబూరావు,సభియా గౌసుద్దిన్,ముద్దం నర్సింహ రావు,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, డి.సి.రవి కుమార్, రవీందర్, ఎమ్మార్వో గోవర్ధన్, ఎస్.ఈ. శంకర్ ,.ఎసిపి చంద్రశేకర్ రావు,ట్రాఫిక్ ఎసిపి హనుమంతరావు,సి ఐ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.అన్ని శాఖల అధికారులతో పర్యవేక్షించి సమీక్ష సమావేశం నిర్వహించారు

గ్రానైట్ వ్యవస్థను వడ్డెరలకు అప్పగించాలి

కాజీపేట,నేటిధాత్రి: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రానైట్ మాఫియా ఎక్కువగా కొనసాగుతుందని, తెలంగాణ ప్రభుత్వం దీనిని అరికట్టి గ్రానైట్ వ్యవస్థను వడ్డెరలకు అప్పగించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అలకుంట్ల ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం కాజీపేటలోని పంచముఖ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనాది నుంచి వడ్డెర కులస్తులు రెక్కాడితే గాని డొక్కాడని కటిక పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. వడ్డెరలు ఆరుగాలం శ్రమించిన కష్టానికి తగిన ప్రతిఫలం లభించడం లేదని, బండరాయిని తొలిచే క్రమంలో ఎంతోమంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 10లక్షలు, మరణించిన వడ్డెరలకు రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. బండ రాయిని కొట్టడం ప్రమాదకరమని వడ్డెరలను తెలిసినప్పటికీ వేరే పని చేయలేక వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారని, దళారులు వీరి వద్ద బండరాయిని తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభాలను ఆర్జిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గ్రానైట్ లీజులను రద్దు చేసి అన్ని విధాలుగా వెనుకబడిన వడ్డెరలకు గ్రానైట్ వ్యవస్థను సొసైటీ పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన వడ్డెరలకు దళిత బంధు మాదిరే వడ్డెర బంధును ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘంరాష్ట్రఉపాధ్యక్షులు.శివ రాత్రి అయిలు మల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగాని యాదగిరి, జిల్లా జాయింట్ కన్వీనర్ బొంత సారంగం, హన్మకొండ మండల అధ్యక్షులు వల్లెపు రమేష్, వల్లెపు రాజు, తీట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ధర్మసాగర్,నేటిధాత్రి: ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వెంకటమ్మ కుటుంబానికి ఆయన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంకటమ్మ కుటుంబానికి బిజెపి ఎల్లవ్వుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దువ్వల బిక్షపతి, ధర్మసాగర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చల్ల శివ కృష్ణ, మండల సీనియర్ నాయకులు పెసరు తిరుపతి, వార్డ్ మెంబర్ వల్లాల అనిల్ తదితరులు పాల్గొన్నారు

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

భూపాలపల్లి నేటిధాత్రి వినాయక నవరాత్రి ఉత్సవాలు జిల్లా ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరగాలన్నారు. ప్రస్తుతం కరోనా వైరస్ దృష్టిలో ఉంచుకుని గణేష్ మంటప నిర్వాహకులు కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. గణేష్ విగ్రహాలను ప్రధాన రహదారులు, ప్రజలు తిరిగే రోడ్లపై, వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ ఏలాంటి అడ్డంకులు కలిగించకుండా ప్రతిష్టించే విధంగా చూడాలని సూచించారు. గణేష్ మండప నిర్వాహకులు కచ్చితంగా కొవిడ్ నిబంధనలు పాటిస్తూ మండపాల వద్ద వచ్చే ప్రతి ఒక భక్తుడు మాస్కులు ధరించెలా చూడాలని, వాళ్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంతో సహా వివిధ గ్రామాల్లో ఆయా వీధులలో గణపతిని ప్రతిష్టించుకునే సంఘాలవారు http://policeportal.tspolice.gov.in లింక్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలిపారు. వినాయక విగ్రహాలు ప్రతిష్టించేందుకు, గణేష్ మండపం నిర్వహణకు, సంబంధించిన ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కేవలం మండప నిర్వహణ, సమాచారం కోసం మాత్రమేనని, దీనికి ఏలాంటి రుసుము చెల్లించాల్సి అవసరం లేదని తెలిపారు. వినాయక ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు నిర్దేశించిన లింకు ద్వారా విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రదేశం మొదలు నిమజ్జనం నిర్వహించే రోజు, సమయం, దారి, వివరాలను పొందుపరచాలని, విగ్రహం ప్రతిష్టించే స్థల యజమాని అనుమ తి తీసుకున్న పత్రం జయప రచాలని తెలిపారు.

హైపటైటిస్‌తో దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టవచ్చు

కొత్తగూడ, నేటి ధాత్రి.మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హైపటైటిస్ వ్యాక్సిన్ మొదటి డోసును డాక్టర్ రవీందర్ సిబ్బంది వేసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహెపటైటిస్ వైరస్ ముఖ్యంగా లివర్ (కాలేయం) లో ఇన్ఫెక్షన్ కలుగజేస్తుంది హెపటైటిస్ వాక్సిన్ వేసుకోవడం మూలన ఈ వైరస్ బారిన పడకుండా ...లివర్ ఇన్ఫెక్షన్ .దానివలన కామెర్లు రాకుండా.. మరియు లివర్ ఫెయిల్యూర్ కాకుండా..... దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధి అయిన లివర్ కాన్సర్ ని అరికట్టవచ్చు ను ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వలన ఇతరులకు కూడా హైపటైటిస్ సోకకుండా చూడవచ్చును ఈ వ్యాక్సిన్ వంతుల వారిగా వస్తుందని అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

¹¿jâTÖ ¿±«+|YÖt, Hû{ï<'çU ¿కతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి మరియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా విశ్వవిద్యాలయ గణిత విభాగం వారు సన్మానించారు. గణిత విభాగ అధిపతి డాక్టర్ ఎల్ పి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య మల్లారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి, డాక్టర్ సుమతి ఉమామహేశ్వరి, డాక్టర్ సోమయ్య, డాక్టర్ భార్గవి శర్మ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ నాగయ్య డాక్టర్ శ్రీ లక్ష్మి , జ్యోతి, కే డి సి అధ్యాపకులు ప్రభాకర్, వెంకన్న వెంకటేష్, వేణుగోపాల్, రీసెర్చ్ స్కాలర్స్ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని ధర్నా

దుగ్గొండి, నేటిధాత్రి : పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు ఫీజు రీయింబర్స్ మెంట్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని గిర్నిబావిలో జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గజ్జల దేవేందర్బ్ మాట్లాడుతూ ఫీజురియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లను విడుదల కాగా ఎంతో మంది పేద మధ్య తరగతి బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ లేక దోపిడీ చేస్తున్నాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి కో కన్వీనర్ ముప్పారపు నితిన్, సింగతీ అఖిల్, బైడి పవన్ కుమార్, కనుకుల అఖిల్, మదన్, తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో భారీ దొంగతనం

▶▶ 12 తులాల బంగారం, రూ.50వేల నగదు స్వాహా

కాజీపేట,నేటిధాత్రి:కాజీపేట మండలం మడికొండ టీఎన్జీవోస్ కాలనీలోని ఓ ఇంట్లోకి దొంగలు చొరబడి తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. కరెంట్ డిపార్ట్మెంట్లో డిఈగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గత మూడు రోజుల క్రితం తన ఇంటికి తాళం వేసి చుట్టాల ఫంక్షన్ కి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంట్లోకి చొరబడి 12తులాల బంగారంతో పాటు రూ.50వేల నగదును ఎత్తుకెళ్ళారు. వెంకటేశ్వర్లు సోమవారం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో పాటు ఇంటి చుట్టు కారం చల్లి ఉండడాన్ని గమనించారు. లోపలికి

వెళ్ళి చూడగా బీరువా తెరిచి ఉండడంతో పాటు వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించగా సీఐ రవికుమార్, సీసీఎస్ సీఐ రమేష్ క్లూస్ టీం తో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

ఫీజులపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలి

నర్సంపేట,నేటిధాత్రి :రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలను ప్రారంభించిన ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించకపోవడం వల్ల కొన్ని యాజమాన్యాలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఫీజులకోసం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి నవైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగలిచెర్లసందీప్అ న్నారు.నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ముఖ్య కార్యకర్తలన మావేశంనిర్వహించారు,ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయనఆవేదన వ్యక్తం చేశారు.కేవలం విద్యార్థులకు టీసీలు ఇవ్వడం కోసం

కూడా వేలాది రూపాయలను అడుగుతున్నారని, ఇంట్మడియట్ విద్యాసంస్థలు మాత్రం వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.విద్యార్థులకు టీసీలు, మెమోలు, బోనఫైడ్ సర్టిఫికెట్ ఇవ్వడం కోసం కూడా వేలాది రూపాయలను డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు అందులో పనిచేస్తున్న సిబ్బందికి ఇప్పటివరకు కూడా వేతనాలు ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివరాజ్ ,రాము ,అనిల్, గణేష్ రాజేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవం

గూడూరు నేటి ధాత్రి: బోల్లేపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు:అన్న వెంకన్న ప్రధాన కార్యదర్శి : అబ్బు కోమల్ రెడ్డి గార్లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, కో ఆప్షన్ నెంబర్ లు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత రాజ్ కుమార్

నడి కూడ నేటి ధాత్రి: మండలంలోని నడి కూడ గ్రామానికి చెందిన గోల్ల రాజ్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మేదరమెట్ల గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఈ సంవత్సరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం జరిగింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రగతిభవన్ లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల గ్రహీతల సన్మాన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ దివాకర్, డిఇఓ అబ్దుల్ హై,ఏమ్ఓ మనోహర్ నాయక్, డిసిసిబి సెక్రటరీ రవీందర్ రెడ్డి, మొదలగువారు సన్మాన గ్రహీత రాజ్ కుమార్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు రాజకుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నాకు ఈ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నాకు వృత్తి పట్ల మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య

ను పెంచి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వీణవంక.నేటిధాత్రి వీణవంక మండలం లోని రెడ్డిపల్లి లో దళిత బంధు పథకం ద్వారా తమ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవడం పట్ల దళితుల సంబురాలు చేసుకున్నారు డప్పుచప్పుల మధ్య దళితుల భారీ ర్యాలీ నిర్వహించి , బాణసంచా కాల్చి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, , జెడ్ పి టి సి వనమాల సాధవరెడ్డి. ఎంపీపీ ముసి పట్ల రేణుక తిరుపతిరెడ్డి. సర్పంచ్ పోతుల నరసయ్య. అడిగోప్పల సత్యనారాయణ.రాజయ్య.పోతుల సురేష్.వడ్డేపల్లి రాజయ్య. రాజేష్ తదితరులు పాల్గొన్నారు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్

పర్వతగిరి.నేటిధాత్రి :వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలంఆరూరి. విశాల్ టీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్, ఆరూరిగట్టుమల్లు మెమోరియల్ అధ్యక్షులు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎడుడోడ్ల జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,గోరుగుట్ట తండ సర్పంచ్ బానోతు వెంకన్న, గోపనపల్లి సర్పంచ్ మహేష్.పర్వతగిరి ఎంపిటిసి.మాడుగుల రాజు,అనంతరాము సర్పంచ్ తౌటి దేవేందర్,నెక్కొండ

ఉప సర్పంచ్ దర్నోజు దేవేందర్, పర్వతగిరి గ్రామ అధ్యక్షులు బోట్ల మధు,కాట్రోజు రాజు,కొమురయ్య తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ షిర్డీ సాయి గ్లోబల్ సేవా పురస్కారం అందజేత

నర్సంపేట , నేటిధాత్రి :నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి, చైల్డ్ లైన్ సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో అంతర్జాతీయ శ్రీ షిర్డీ సాయి సమాజ్ – మహారాష్ట్ర , జయ జయ సాయి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయి గ్లోబల్ సేవాపురస్కారం–2021 అవార్డును అందజేసి శాలువా, షిల్డ్, ప్రశంశాపత్రాల తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ అవార్డులు, ప్రశంశా పత్రాలు, సన్మానాలు ద్వారా స్వచ్ఛంద కార్యకర్తలకు సామాజిక భాద్యతను గుర్తు చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి

ప్రోత్సాహం లభిస్తుందని తెలియజేశారు. ప్రతీ వ్యక్తి సామాజిక స్పృహను కలిగి ఉండి తన సమయంలో కొంత సమాజ హిత కార్యక్రమాలు చేయడానికి తనవంతు బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పూసపాటి బాలాజీ, చిలకలూరిపేట మున్సిపల్ చైర్పర్సన్ షేక్ రఫనీ, మున్సిపల్ కమీషనర్ దేవరపల్లి రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా రాష్ట్రాలకు చెందిన వివిధ స్వచ్ఛంద సంస్థల, ట్రస్ట్ ల, ఫౌండేషన్ ల కు చెంది

విద్యార్థులు కోవిడ్ నిబంధనలు పాటించాలి

చెన్నారావుపేట –నేటిధాత్రి:విద్యార్థులు ప్రతి ఒక్కరూ కొ విడ్ నిబంధనలు పాటించి పాఠశాలకు రావాలని వైద్యాధికారిని ఉషారాణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాలతో మాట్లాడుతూ జ్వరం లాంటి లక్షణాలు ఉన్నవారిని పాఠశాలకు రాకుండా చూడాలని, ఒకవేళ పాఠశాలకు వచ్చిన తరువాత లక్షణాలు ఉంటే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి ప్రభుత్వ దవాఖానకు పంపాలని సూచించారు. విద్యార్థులంతా తప్పని సరిగా మాస్కులు ధరించి రావాలని, శానిటైజర్ వాడటంతో పాటు సామాజిక దూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, సి హెచ్ ఓ వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు,శ్రీనివాస్ సి ఆర్ పి సంపత్ , వైద్య సిబ్బంది,ఏ ఎన్ ఎం పుష్ప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

గీసుకొండ,నేటిధాత్రి :గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో దత్తాత్రేయ రజక సంఘం నూతన కమిటీని ఎంపిక చేస్తున్నారు. అధ్యక్షుడుగా: ఐలోని చంద్రయ్య, ఉపాధ్యక్షులు రాయరాకుల చిన్న మొగిలి, గంగాధరి యాదగిరి మరియు కార్యదర్శి గంగాధరి అశోక్ ,సహాయ కార్యదర్శి చంద్రగిరి కోటి , కోశాధికారి ఐలోని రమేష్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నల్ల తీగల శంకర్ ,అయిలోని రాజేందర్ ,ఐలోని తిరుపతి, కొత్తకొండ రఘు, ఐలోని నరేందర్ , ముఖ్య సలహాదారులు: ఐలోని వీరయ్య,

గంగాధరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి వెంకటేశ్వర్లు ,ఐలోని మల్లేష్ ,రాయరాకుల పెద్ద మొగిలి , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రజకుల దేవస్థానం ఐలోని అభిషేక్ ను ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్త తీసుకోవాలి

కొత్తగూడ, నేటి ధాత్రి.జిల్లాలో అత్యధిక వర్షాలతో వర్షపాతం నమోదు అవుతున్నందున చెరువులు తెగిపోకుండా లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షపాతం పై గంటగంటకు సమీక్షిస్తూ నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసు అధికారులను వరద ముంపు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, చెరువుల వద్ద గ్రామ స్థాయి సిబ్బందిని నియమించి నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులను కార్యస్థానం విడిచి వెళ్లకుండా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎస్సారెస్పీ అధికారులు కాలువలు పర్యవేక్షించాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు సందర్శించాలి అని అన్నారు. చెరువులు 75 శాతం నుండి 100 శాతం వరకు నీటితో నిండి ఉన్నాయన్నారు. నీటిపారుదలశాఖ అధికారులు గత వర్షాలకు ముంపు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలోని పంచాయతీ సెక్రటరీలకు సంబంధిత అధికారులకు వివరాలు అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలోని ప్రధాన ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.**కొత్తగూడ, నేటి ధాత్రి.**జిల్లాలో అత్యధిక వర్షాలతో వర్షపాతం నమోదు అవుతున్నందున చెరువులు తెగిపోకుండా లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షపాతం పై గంటగంటకు సమీక్షిస్తూ నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసు అధికారులను వరద ముంపు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, చెరువుల వద్ద గ్రామ స్థాయి సిబ్బందిని నియమించి నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులను కార్యస్థానం విడిచి వెళ్లకుండా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎస్సారెస్పీ అధికారులు కాలువలు పర్యవేక్షించాలని

అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు సందర్శించాలి అని అన్నారు. చెరువులు 75 శాతం నుండి 100 శాతం వరకు నీటితో నిండిఉన్నాయన్నారు. నీటిపారుదలశాఖ అధికారులు గత వర్షాలకు ముంపు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలోని పంచాయతీ సెక్రటరీలకు సంబంధిత అధికారులకు వివరాలు అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలోని ప్రధాన ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా. ఉండాలని సూచించారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

దుగ్గొండి నేటిధాత్రి :మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 36 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లను సర్పంచ్ మోడెం విద్యాసాగర్ గౌడ్ పంపిణీ చేశారు.అలాగే అంగన్ వాడి 2వ సెంటర్ ను చేశారు. అంగన్వాడీ సెంటర్ లో తనిఖీ చేశారు. ఏంత మంది విద్యార్థులు ఉన్నారు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక పోషక ఆహారాన్ని ఏంతమంది వినియోగించు కుంటున్నారు అని రికార్డ్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్య అందుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్ వాడి కేంద్రాల్లో

చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్మల,ఉప సర్పంచ్ కత్తి యాకంభ్రం, స్థానిక వార్డ్ మెంబర్ కత్తి పద్మ –రమేష్, దాసి నవీన్, స్కూల్ చైర్మెన్ కత్తి రాజబాబు, ,అంగన్వాడీ టీచర్ స్వరూప, అయాలు తదితరులు పాలుగోన్నారు.

ఘనంగా నిర్వహించిన కామ్రేడ్ కొమురయ్య వర్ధంతి

నేటిధాత్రి భూపాలపల్లి సోమవారం కామ్రేడ్ కొమురయ్య 25 వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మోట పలుకుల రమేష్ ఈ సందర్భంగా కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు 45 సంవత్సరాలు గా ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలందించిన కామ్రేడ్ కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్మికవర్గానికి ఎంతో సేవ చేసిన కొమురయ్య 25వ వర్ధంతిని జరుపుకోవడం మన బాధ్యత

అని ఈ సందర్భంగా రాజ్ కుమార్ గుర్తు చేశారు ఎన్నో సేవలందించిన కామ్రేడ్ కామ్రేడ్ కొమురయ్య ఆశయాలను అందరు కొనసాగించాలని, ఆయన పోరాట స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, ఫిట్ సెక్రెటరీ రాజనర్సు, కరుణ వతి, టి పోశం, ఓ సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధరఖాస్తుకు సమాధానం ఇవ్వాలి

మహబూబాబాద్ నేటిధాత్రి:గ్రీవెన్స్ లో స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్శశాంకఆదేశిం చారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని ప్రజల నుండి ఫిర్యాదులు విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా వారంలోగా పరిష్కరిస్తూ సమాధానం ఇవ్వాలనిఅధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ కొమురయ్య జిల్లా అధికారులు ఉప తాసిల్దార్ లు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారి

నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని అలంఖానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెడ్యా నాయక్ తండ గ్రామంలో సోమవారం దోమల మందు పిచికారిని డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట సభ్యుని అధికారి బి నంద పాల్గొని మాట్లాడుతూ ఇటీవలే తండాలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అలంఖానిపేట వైద్యాధికారి డాక్టర్ సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో టిమోఫ్పాస్ ఫైరితిం అనే మందును పిచికారి చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమ్లా నాయక్, సూపర్వైజర్ రాజు ,వైద్య సిబ్బంది శోభన్ ,సుజాత, ఆశ కార్యకర్త సరోజ ,స్ప్రే సిబ్బంది రామచంద్ర ,బద్రు నాయక్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఈ 20 రకాల ఆహారాలతో అద్భుతమైన ఆరోగ్యం మీ సొంతం

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చాలామంది శరీరానికి పోషకాలు ఇచ్చే ఆహారాలుకాకుండా ఏవేవో తింటూ ఉంటారు. వాటి వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కేవలం రుచి కోసమే వాటిని తినాలి. మరి శరీరానికి పోషకాలతో పాటు విటమిన్స్ అందించి వివిధ రోగాల నివారణకు ఉపయోగపడే ఆహారాలు ఏమిటనేది అందరి సందేహం. శరీరానికి మంచి శక్తిని ఇచ్చి, రోగనిరోధక శక్తిని పెంచి మిమ్మల్ని బలంగా మార్చే కొన్ని రకాల ఫుడ్స్ గురించి తెలుసుకోండి.వాటిని రెగ్యులర్ తీసుకుంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఉన్నట్లే. మరి ఆ 20 రకాల ఫుడ్స్ అద్భుతమైన ఆరోగ్యాన్ని ఇవ్వడమేకాకుండా అనేక రోగాలకు మంచి హోం రెమిడీస్ గా పని చేస్తాయి.1. దానిమ్మదానిమ్మ పండు వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. ఒక దానిమ్మపండులో పిండి పదార్థాలు 14.6 గ్రాములు, క్రొవ్వు పదార్థాలు 0.1 గ్రాము, మాంస కృత్తులు 1.6 గ్రాములు, కాల్షియం 10 మిల్లీగ్రాములు, భాస్వరం 70 మిల్లీగ్రాములు, మెగ్నీషియం 12 మిల్లీగ్రాములు, ఇనుము 0.3 మిల్లీగ్రాములు, సోడి యం 4 మిల్లీగ్రాములు, పొటాషియం 171 మిల్లీ గ్రాములు, పీచు పదార్థం 5.1 మిల్లీగ్రాములు చొప్పున ఉంటాయి. చర్మ వ్యాధుల నివాణకు దానిమ్మ ఎంతో బాగా పని చేస్తుంది. రక్తాన్ని శుభ్రపరచడంలోనూ ఇది నెంబర్ వన్. దానిమ్మపండు రసాన్ని చర్మానికి పూసుకుని స్నానం చేస్తే చర్మ సౌందర్యం పెరుగుతుంది. క్షయ, ఉబ్బసము, రక్తక్షీణత, మూత్రవ్యాధులు మూత్రపిండాల వాపు, చర్మ వ్యాధులు, జీర్ణకోశ సంబంధమైన వ్యాధులన్నీ దానిమ్మను తినడం ద్వారా అరికట్టవచ్చును.గుండెజబ్బును అదుపుతో ఉంచేందుకు దానిమ్మ బాగా ఉపయోగపడుతుంది. దంతక్షయాన్ని నివారించడంలోనూ ఇది నెంబర్ వన్. పసికర్లు, అధిక రక్తపోటు, బ్రాంఖైటిస్, కామెర్లు, హెపటైటిస్ తదితర వ్యాధుల నివారణలో దానిమ్మ బాగా పని చేస్తుంది. దానిమ్మపండు రసాన్ని రోజూ తాగితే గుండెకు చాలా మంచిది. అలాగే తక్కువ రక్తపోటు (హైపోటెన్షన్) సమస్యను ఇది తగ్గిస్తుంది.2. తులసి భోజనం చేసిన తర్వాత తులసి ఆకులు నమలడం చాలా మంచిది. నోటికి సంబంధించిన అనేక వ్యాధులు రాకుండా తులసి నివారిస్తుంది. తులసి ఆకుల ద్వారా చాలా ప్రయోజనాలున్నాయి. దగ్గు నుంచి తులుసి ఆకులు ఉపశమనం కలిగిస్తాయి. లేత తులసి ఆకులను, అల్లంతో కలిపి తింటే చాలు.తులసి ఆకుల రసం, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని చర్మంపై పూసుకుంటే మచ్చలను తొలుగుతాయి. పులియబెట్టిన తులసి రసాన్ని తాగటం వలన తలనొప్పి నుండి ఉపశమనం పొందుతారు. ఎలాకులు, అల్లం మరియు తులసి కలిపిన మిశ్రమం వాంతుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేనె, అల్లం, తులసి కలిపినా మిశ్రమం శ్వాసనాళల్లో వాపులు, ఆస్తమా వంటి తగ్గుతాయి. తులసి ఆకులను మహిళలు గర్భధారణ సమయంలో తీసుకుంటే లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి.3. లవంగాలు: భోజనం తర్వాత ఒక్క లవంగాన్ని తింటే అజీర్తి సమస్య పరిష్కారం అవుతుంది. ఇది జీర్ణశక్తికి బాగా పని చేస్తుంది. లవంగాలు ఊపిరితిత్తుల కేన్సర్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలో యాంటీబ్యాక్టీరియల్ గుణం ఎక్కువగా ఉంటుంది. లవంగ నూనె నోటికి సంబంధించిన రోగాలను నివారిస్తుంది. లవంగాలు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించగలవు.డయాబెటీస్ ను లవంగాలు అదుపులో ఉంచగలవు. మంచి ఫలితాలు కనిపించినట్లు మరియు లవంగం నుంచి లవంగాలు రోగ నిరోధక శక్తి మెరుగుపరుస్తాయి. లవంగాలు పంటి నొప్పి ని తగ్గిస్తుంది. దగ్గు నివారణకు బాగా పని చేస్తాయి. కడుపు లో వికారంగా ఉంటే లవంగాల నూనె ను తీసుకోండి. లవంగాలు జలుబు నుంచి కూడా ఉపశమనాన్ని కలిగిస్తాయి. తులసి, పుదీనా ,లవంగాలు ,యాలకుల మిశ్రమంతో టీ లా చేసుకుని తాగితే నరాలకు మంచి శక్తి వస్తుంది. ఒత్తిడి, ఆయాసం నివారణకు లవంగాలు పని చేస్తాయి.4. వెల్లుల్లి వెల్లుల్లి వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. వెల్లుల్లిని రోపూ మన ఆహార పదార్థంలో చేర్చుకోవటం వలన శరీరంలోని కొవ్వు పదార్థాల స్థాయిలు తగ్గుతాయి. వెల్లుల్లి రసాన్ని కొద్దిగా తాగితే చాలు.. రక్త ప్రసరణను మెరుగుపడుతుంది. గుండెకు సంబంధించిన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. వెల్లుల్లి రసం జుట్టు రాలటాన్ని కూడా తగ్గిస్తుంది. రాలిన వెంట్రుకలు మళ్ళి పెరిగేలా చేస్తుంది.వెల్లుల్లి రసం మొటిమలను నివారిస్తుంది. వెల్లుల్లి రసాన్ని రోజు తాగటం వలన ఆస్తమా వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు. దగ్గు, గొంతు నొప్పి నివారణకు వెల్లుల్లి రసం బాగా పని చేస్తుంది. ఒక గ్లాసు దానిమ్మ రసంలో వెల్లుల్లి రసాన్ని కలుపుకొని తాగితే చాలు దగ్గు నుంచి ఉపశమనం పొందుతారు. ఉదయం రోజు ఖాళీ కడుపున వెల్లుల్లిని తింటే ఉదర, గ్యాస్ట్రిక్ సమస్యలు తొలుగుతాయి.5. పుచ్చకాయఇవి వేసవిలో మన దాహార్తిని తీర్చడానికి బాగా ఉపయోగపడతాయి. వీటివల్ల చాలా ప్రయోజనాలున్నాయి. రోగ నిరోధక శక్తిని పెంచే బీటా కెరొటిన్, విటమిన్ బి, సి, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాసియం, అయోడిన్ పుచ్చకాయలో ఎక్కువగా ఉంటాయి.పుచ్చకాయ రసాన్ని తాగితే మాంసాహారం తినడం వల్ల ఏర్పడిన కొన్ని వ్యర్థాలు శరీరం నుంచి బయటకు పోతాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారికి పుచ్చకాయ చాలా మేలు చేస్తుంది. ఇందులోని అమినో ఆమ్లాలు గుండెకు సంబంధించిన కండరాలని సడలించి రక్త సరఫరా సక్రమంగా అయ్యేట్లు చేస్తాయి. పుచ్చకాయ రసాన్ని తాగితే తలనొప్పి తగ్గిపోతుంది.6. ఆపిల్ఉదయం పరగడుపున ఆపిల్ తింటే చాలా ప్రయోజనాలున్నాయి. మైగ్రెయిన్ నొప్పి నుంచి మీకు ఉపశమనం కలుగుతుంది. ఆపిల్ రోజూ డాక్టర్ని సంప్రదించాల్సిన అవసరం కూడా ఉండదు. మతిమరుపు వ్యాధిని పొగొట్టే గుణాలు ఆపిల్ లో ఉంటాయి. ఆపిల్ తినటం వల్ల బరువు తగ్గుతారు. శరీరంలో కొవ్వు పదార్థాలను ఇది కరిగించి వేస్తుంది.ఆపిల్ పండు వలన పురీషనాళం, చర్మ, రొమ్ముకు సంబంధించిన క్యాన్సర్ లను నిరోధించగలుగుతుంది. వయసు మీరిన వాళ్ళలో వచ్చే డిమెంటియాని ఆపిల్ తగ్గిస్తుంది. మెదడును చురుగ్గా ఉంచేలా చేస్తుంది. విటమిన్ ఏ, సీ, ఈ,కే, ఫోలేట్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి. గుండెజబ్బుల నుంచి ఆపిల్ రక్షించగలదు. రోజూ ఒక ఆపిల్ తింటే కంటిచూపు మెరుగవుతుంది.అర లీటర్ పాలను 25 నిమిషాల సేపు మరిగించండి. అందులో 6 ఖర్జూరాలను వేయండి. ఆ పాలను కొద్దికొద్దిగా రెండు మూడు సార్లు తాగితే పొడి దగ్గు పరారువుతంది. అలాగే ఖర్జూరాను రోజూ తింటే చాలా ప్రయోజనాలున్నాయి. మూత్రపిండాల్లో రాళ్లు కరిగించేందుకు ఖర్జూరపండు బాగా పని చేస్తుంది.ఖర్జూరలో విటమిన్ ఎ,బీ ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుటలో ఖర్జూరాలు ఉపయోగపడతాయి. ఖర్జురాల వల్ల ఎముకలు బలంగా, పటుత్వంగా మారుతాయి. రాత్రి పాలల్లోఖర్జూర పండ్లు వేసి మరగబెట్టి, రాత్రి నిద్రించే ముందు తాగుతూ ఉంతే మలబద్దకము తగ్గుతుంది. ఖర్జూర పండ్లు భోజనము తర్వాత తీసుకుంటూ ఉంటే నీరసము, నిస్సత్తువ పోతుంది.ఖర్జూర పండ్లు, పాలు, మిగడ లేదా కొద్దిగా నెయ్యి కలిపి ఉదయాన్నే అల్పాహారం గా తీసుకుంటూ ఉంటే రక్తం వృద్ధి చెందుతుంది. మూత్ర సమస్యలను ఖర్జూర పోగొడుతుంది. పెద్దపేగులోని సమస్యలకు ఈ పండు బాగా ఉపయోగపడుతుంది. గొంతునొప్పి, మంట, జలుబు, శ్లేష్మం వంటి వాటికి ఈ పండు మంచి మందు.8. అల్లం తేనేకొద్దిగా అల్లం రసం తీసుకోండి. అందులో రెండు స్పూన్ల తేనె కలపండి. దీన్ని తాగితే సాధారణ జలుబు, దగ్గు, గొంతుకు సంబంధించిన వ్యాధులన్నీ దూరం అవుతాయి. కడుపు ఉబ్బరానికి అల్లం చెక్ పెడుతుంది. అలాగే అరస్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ నిమ్మరసం, ఒక స్పూన్ పుదీనారసం, ఒక స్పూన్ తేనె ఈ నాలుగింటిని కలిపి.. ప్రతి రోజూ ముడు పూటలా తీసుకుంటే.. పిత్త సంబంధిత రుగ్మతలను దూరం చేసుకోవచ్చు. అల్లం రసంతో తేనెను కలుపుకుని రోజుకు మూడు పూటలా స్పూన్ మోతాదులో తీసుకుంటే జలుబు మటాష్ అవుతుంది.అల్లం, తేనె కాంబినేషన్‌లో కంటి కింద నల్లటి వలయాలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పేస్ట్‌లో కొద్దిగా తేనె మిక్స్ చేసి కళ్ళ క్రింది భాగంలో మసాజ్ చేయాలి. 15నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది ముడుతలను నివారిస్తుంది.9. చిలగడ దుంపలుచిలగడ దుంపల్లో ఫైబర్, విటమిన్లు ఎ,సి,డి, కాల్షియం, పొటాషియం, ఐరన్‌లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని తింటే కళ్లకు చాలా మేలు. కెరొటినాయిడ్లు, బీటా కెరొటిన్లు, విటమిన్ ఎ వీటిలో లభిస్తాయి. చిలగడ దుంపల్లో విటమిన్ బి6 సమృద్ధిగా లభిస్తుంది. గుండె సంబంధితి వ్యాధులను ఇది నివారిస్తుంది.ఎర్రరక్త కణాల సంఖ్య పెరుగుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు తగ్గుతాయి. విటమిన్ సి కూడా వీటిలో ఎక్కువగా ఉంటుంది. ఎముకల్నీ, దంతాలను ఇవి దృఢంగా ఉంచుతాయి. రోజూ ఓ ఉడికించిన దుంప తీసుకుంటే ఎంతో మేలు.10. దగ్గుకు మంచి ఔషధంఉల్లిపాయ రసం, తేనె రెండింటిని సమభాగంలో తీసుకొని రెండూ బాగా మిక్స్ చేసి తీసుకోవడం వల్ల గొంతు నొప్పి, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉల్లిపాయను రెండుగా కట్‌చేసి ఒక టేబుల్‌స్పూన్ బ్రౌన్ షుగర్ అప్లయ్ చేయాలి.ఇలా ప్రతీ లేయర్‌కు అప్లయ్ చేసిన తర్వాత రెండు భాగాలను క్లోజ్ చేయాలి. దానిని ఒక జార్లో పెట్టాలి. ఒక గంట తర్వాత బయటకు 11. దోసకాయదోసకాయలో విటమిన్ బీ, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది శరీరాన్ని హైడ్రేటేడ్'గా ఉంచుతుంది. అలాగే దోసకాయలు తింటే ంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. కేవలం 15 నిమిషాల పాటూ కళ్ళపై, తాజా దోసకాయ ముక్కలను ఉంచితే చాలు.మధుమేహ వ్యాధి గ్రస్తులు, దోసకాయ రసాన్ని తాగితే మంచిది. బరువు తగ్గించడానికి కూడా దోసకాయ బాగా ఉపయోగపడుతుంది. దోసకాయను రోజు తింటే జుట్టు బాగా పెరుగుతుంది.12. రక్తహీనతశరీరంలో బ్లడ్ కౌంట్ తక్కువైతే ఎనీమియా అంటే రక్తహీనత ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ఐరన్‌పాళ్లు లేకపోవడం, విటమిన్ డెఫిషియెన్సీ వల్ల ఇది ఏర్పడుతుంది. తోటకూర, గోంగూర, పాలకూర, మెంతి కూర లాంటివి రోజూ తీసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా చూసుకోవచ్చు. బాదం, జీడిపప్పు, ఎండు ఖర్జూరాలు వంటి పదార్థాల్లో కూడా ఇనుము పుష్కలంగా లభిస్తుందొులకెత్తిన పప్పుధాన్యాలు, విటమిన్ సి ఎక్కువగా వుండే నిమ్మ, ఉసిరి, జామ లాంటివి తీసుకోవాలి. బీట్ రూట్ ఆకులలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి బీట్ రూట్ రోజూ తినే ఆహారంలో భాగంగా చేసుకోవాలి. నువ్వులను పాలలో నానబెట్టి లేదా బెల్లంతో కలిపి తింటే రక్తహీనత తగ్గుతుంది. అరటిపండ్లు, ద్రాక్ష, స్ట్రాబెర్రీ, కిస్‌మిస్, ఉల్లి, క్యారట్, ముల్లంగి, టొమాటోలు తీసుకోవాలి.13. నల్లటి వలయాలుకళ్ల కింది వలయాలను ఈ విధంగా తొలగించుకోవొచ్చు. టమాట మన ఇంట్లో ఉండే నిత్యవసర వస్తువు. ఒక టమాట, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, చిటికెడు పెసర లేదా శెనగపిండి, చిటికెడు పసుసు వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఈ చిక్కటి పేస్ట్ ను మీ కళ్ళ చుట్టూ అప్లై చేయాలి. 20నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారంలో మూడు సార్లు చేస్తే తప్పకుండా ఫలితం కనిపిస్తుంది.అలాగే కీరదోస రసం, నిమ్మరసం, టమాటా జ్యూస్ అన్నిటినీ కలిపి వలయాల చుట్టూ రాసి, 15 నిమిషాల తర్వాత కడిగితే సరిపోతుంది. అలాగే ఒక చెంచా తాజా నిమ్మకాయ రసం మరియు టమాట రసాన్ని కలపండి. ఈ మిశ్రమానికి ఒక చెంచా శనగపిండిని కలపండి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి, కళ్ళ కింద పూసి కనీసం 10 నుండి 15 నిమిషాల వరకు వేచి ఉండండి. కొన్ని రోజులలోనే గమనించతగ్గా మార్పులను గమనిస్తారు.14. గొంతులో గరగరాగొంతులో గరగరా అనిపించడం లేదంటే గొంతులో కాస్త ఇబ్బందిగా అనిపించినా కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు.్ల కప్ వేడి నీరు తీసుకోండి.్ల టేబుల్ స్పూన్ ఉప్పు తీసుకోండి.్ట స్పూన్ పసుపు తీసుకోండి. వీటన్నింటినీ మిక్స్ చేయండి . ఆ మిశ్రమాన్ని నోట్లో పోసుకుని పుక్కలించి ఉమ్మి వేయండి. మింగకండి. తాగకండి. అయితే దీని తర్వాత అరగంట వరకు ఏమి తినకండి. తాగకండి. ఇలా చేయడం వల్ల ఈ రెమిడీ బాగా పని చేస్తుంది. మీరు ఒక రోజులో పలుమార్లు ఇలా చేస్తూ ఉంటే చాలు సమస్య పరిష్కారమువుతుంది.15. చెవినొప్పిమీరు చెవినొప్పితో బాధపడుతూ ఉంటే ఒక చుక్క వెల్లుల్లి రసాన్ని చెవిలో వేసుకోండి. ఇది మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. వెల్లుల్లిరసం ఇందుకు చాలాబాగా పని చేస్తుంది. 16. దుర్వాసన పోతుందిబేకింగ్ సోడా, నిమ్మ రసాన్ని సమపాళ్లల్లో కలపండి. ఈ మిశ్రమాన్ని మీ చంకల్లో పూసుకోవడం వల్ల శరీర దుర్వాసన అనేది ఉండదు. మీ నుంచి మంచి సువాసన వెదజల్లుతుంది.ం 17. సోంపునీళ్లలో కొన్ని సోంపు గింజలను వేయండి. ఆ నీళ్లను తక్కువ మంటపై ఐదు నిమిషాల పాటు మరిగించండి. తర్వాత చల్లగయ్యాక ఆ మిశ్రమాన్ని తాగండి. అలాగే తాజా సోంపు ఆకులను నమలవచ్చు. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. కొన్ని నీళ్లలో సోంపు ఆకులు వేసి, ఆ నీళ్ళు సంగం అయ్యే వరకూ మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటితో అప్పుడప్పుడు కళ్ళను శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. 18. నిమ్మకాయనిమ్మ లో 'విటమిన్ సి' పుష్కలంగా ఉంటుంది. రోజూ ఉదయం వేడి నీటిలో కాస్తంత నిమ్మరసం పిండుకుని తాగితే జీర్ణవ్యవస్థ పరిశుభ్రమవుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గ్లాసు నిమ్మరసం తాగితే ఫ్లూ, జలుబుల నుంచి ఉపశమనం పొందొచ్చు. అలాగే, రక్తాన్ని శుద్ధీకరించడమే కాకుండా శరీరంలోని విషతుల్య ద్రవాన్ని బయటకు విడుదల చేయడంలోనూ దోహదపడుతుంది. నిమ్మతో చాలా ప్రయోజనాలున్నాయి.19. హ్యాంగోవర్‌అరటి మిల్క్ షేక్ లో తేనే కలుపుకుని తాగడం వలన హ్యాంగోవర్ బారి నుంచి అతి తొందరగా కోలుకోవచ్చు. అరటి మీ శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. తేనే రక్తంలో చక్కర శాతాన్ని సమపాళల్లో ఉంచుతుంది. పాలు మీ శరీరాన్ని రీహైడ్రేట్ చేస్తాయి.20. దగ్గుతులసి రసంలో కాస్త తేనె, వెల్లుల్లి రసాన్ని కలపాలి. దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవాలి. దీంతో దగ్గు మటుమాయం అవుతుంది. రోజులో ఎన్నిసార్లు వీలైతే అన్నిసార్లు ఇలా చేయాలి.పదకొండు తీసుకుంటారు.

ఈ ఐదు సులువైన దశలను పాటించడం ద్వారా ఇంట్లోనే అత్యద్భుతమైన ఫేషియల్ చేసుకోవచ్చు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఫేషియల్ ద్వారా ముఖాన్ని బాగా శుభ్రపరుచుకోవచ్చు. క్రమం తప్పకుండా ముఖాన్ని మర్దన చేయడం ద్వారా ముఖం ఎంతో ఆరోగ్యవంతంగా వెలిగిపోతూ ఉంటుంది మరియు చర్మం యొక్క అసలైన నిర్మాణం కూడా దెబ్బ తినదు.అయితే సాధారణంగా ఫేషియల్ చేయించుకోవాలి అని భావించినట్లైతే ఎక్కడికైనా బయటకు వెళ్ళాలి లేదా ఇంట్లోనే తయారుచేసుకోవాలి అని భావిస్తే, దానిని తయారు చేయడానికి చాలా సమయం పడుతుంది. ఇందుమూలంగానే చాలామంది మహిళలు ఫేషియల్ చేయించుకోరు. ఫేషియల్ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి అనే విషయం మహిళలకు తెలిసినా కూడా ఇంట్లో దీనిని తయారుచేసుకోవాలంటే చాలా భయపడిపోతుంటారు. అందుచేత ఫేషియల్ చేసుకోవడాన్ని మానేస్తుంటారు.ఈ సమస్యను సరళీకృతం చేయడానికి మరియు క్రమం తప్పకుండా ఫేషియల్ ని చేసుకుంటూ అందాన్ని ప్రతి ఒక్క మహిళా పెంపొందించుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఇంట్లోనే ఫేషియల్ ఎలా చేసుకోవాలి అనే విషయానికి సంబంధించి మొత్తం ప్రక్రియను ఐదు సులువైన దశల్లో ఎలా చేసుకోవచ్చో సవివరంగా ఇక్కడ వివరించబడింది.ఈ క్రింద చెప్పబడ్డ ఐదు దశల్లో ఒకదాని తర్వాత ఒకటి ఇంట్లో చేయడం ద్వారా ఇంట్లోనే మంచి ఫేషియల్ ని మీ అంతట మీరే చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన ఫలితాలను ఫేషియల్ చేసుకున్న 24 గంటలలోపే మీరు చూడగలరు.ఈ ప్రక్రియను మొదలుపెట్టబోయే ముందు మీరు చేయవల్సిన పని ఏమిటంటే, ఫేషియల్ కు కావాల్సిన వస్తువులన్నింటిని ముందుగానే సమకూర్చుకోవాలి. ఇలా సమకూర్చుకున్న వెంటనే మీరు ఫేషియల్ చేసుకోవడాన్ని మొదలు పెట్టవచ్చు.ఇంట్లోనే అత్యద్భుతమైన ఫేషియల్ ను ఎలా చేసుకోవాలో మీకు తెలుసా మొదట మీ ముఖాన్ని శుభ్రంగా కడుక్కోండి :మొదట మీ ముఖాన్ని శుభ్రంగా కడుక్కోండి. ఇంట్లో ఫేషియల్ చేసుకొనే ప్రక్రియలో భాగంగా మీ ముఖాన్ని ఎలా కడుక్కుంటారు అనే విషయానికి సంబంధించి, మీ ముఖం ఆ పరిస్థితుల్లో ఎలా ఉంది అనే విషయం పై ఆధారపడి ఉంటుంది.మీ ముఖానికి మేక్ అప్ గనుక ఉంటే దానిని ముందుగా కొబ్బరి నూనెని ఉపయోగించి తీసివేయాలి. ఆ తర్వాత సాధారణ నీటిని ఉపయోగించి కడుక్కోవాలి.మీ ముఖం అత్యుత్తమంగా శుభ్రపడాలి అని మీరు గనుక భావిస్తే మీ ముఖాన్ని కొబ్బరి నీళ్లతో కడుక్కోవచ్చు. ప్రకృతిసిద్ధంగా ముఖాన్ని శుభ్రపరుచుకోవాలంటే తేనే కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది.మీరు దేనినైతే ఉపయోగించి మీ ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి అనుకుంటున్నారో, దానిని మొదట బుగ్గల పై చంద్రాకారంలో రుద్దండి. ఆ తర్వాత నుదురు మరియు ముఖానికి అంతా రాసుకొని పది నిముషాలు వదిలివేయండి.ఆ తర్వాత ముఖాన్ని టిష్యూ పేపర్ ని ఉపయోగించి శుభ్రంగా తుడుచుకోండి. ఈ టిష్యూ ని మళ్ళీ ఫేషియల్ చేసే సమయంలో అస్సలు వాడకండి. ఇది మీ మొదటి దశ.మీ పొరలను సుతిమెత్తగా రుద్దండి :ఇంట్లో ఫేషియల్ చేసుకొనే ప్రక్రియలో రెండవ దశలో భాగంగా, మీరు మీ ముఖం పై ఉన్న చర్మాన్ని ఒక స్క్రబ్బర్ తో రుద్దండి. ఇందుకోసం మార్కెట్ నుండి మంచి స్క్రబ్బర్ ను ఎంచి తెచ్చుకోండి.ఈ రుద్దడం అనే ప్రక్రియను అవసరానికి మించి చేయకండి. అలా గనుక చేస్తే మీ చర్మం హానికలిగే అవకాశం ఉంది.బాగా ఎక్కువ మోతాదులో స్క్రబ్బర్ ని తీసుకొని మీ ముఖానికి మర్దన చేయండి. ముఖ్యంగా ముక్కు చుట్టూ మరియు పెదాల క్రింద బాగా రుద్దడం ముఖ్యం.ఆవిరితో కొంత సమయాన్ని గడపండి :ఇంట్లో ఫేషియల్ చేసుకొనే ప్రక్రియలో భాగంగా మూడవ దశలో, ఆవిరి అవసరం ఉంటుంది. ఇది చేయడానికి కొద్దిగా కష్టం అని అనిపించవచ్చు గాని, మీకు ఎంతో విశ్రాంతి మరియు స్వాంతనను చేకూరుస్తుంది.ఆవిరి పెట్టడడం అనేది ఫేషియల్ చేసే క్రమంలో అతిముఖ్యమైన దశ. దీనిని ఎట్టి పరిస్థితుల్లో మరచిపోకూడదు.ఒక బాండీ నిండా వేడి నీటిని మరియు ఒక టవల్ ని తీసుకోండి. టవల్ తో మీ తలకు కప్పుకుని ఆ వేడి ఆవిరిని పీల్చండి.ఇలా చేయడం ద్వారా మీకు కొద్దిగా చెమటలు పట్టే అవకాశం ఉంది కానీ, అది కూడా మీకు మంచి చేస్తుంది.ఇలా ఆరు నుండి ఎనిమిది నిమిషాల పాటు ఆవిరిలో ఉన్న తర్వాత హోమ్ ఫేషియల్ ప్రక్రియలో తదుపరి దశను ఆచరించవలసిన అవసరం ఉంది అదే టోనింగ్.టోనింగ్ తో పాటు మరిన్ని పనులు చేయవలసి ఉంది :ఇప్పుడు బ్లాక్ హెడ్స్ ని తీసివేసే పరికరం తీసుకొని మీ ముఖం మొత్తంపై అలా అదిమి ఉంచండి. ఇలా చేయడం

వల్ల మీ ముఖం మొత్తం పై ఉన్న వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ తొలగిపోతాయి.దీనిని మొటిమలు లేదా చర్మం చిట్లిన ప్రదేశాల్లో చేయకూడదు.ఈ బ్లాక్ హెడ్ తీసివేసే పరికరాన్ని పరిశుభ్రతలో భాగంగా వినియోగించిన తర్వాత మీ ముఖాన్ని టవల్ తో శుభ్రంగా తుడుచుకోండి.ఇక ఇప్పుడు మీకు ఇష్టమైన ఫ్రూట్ టోనర్ ని దూదితో మీ ముఖంపై రాసుకోండి.ఇక చివరిగా ముఖానికి మాస్క్ వేసుకోవాలి :ముఖానికి టోనింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇంట్లో చేసుకునే ఫేషియల్ చివరిది మరియు చివరాఖరిది అయిన దశ ఏమిటంటే, పేస్ మాస్క్ ను రాసుకోవడం.ఫేస్ మాస్క్ ను రాసుకోవడానికి మీకు ఇష్టమైన బ్రాండ్ ను ఎంచుకోవచ్చు లేదా మీ చర్మానికి సరిపడే ఏదైనా గుజ్జు తో కూడిన పండుని ఎంచుకోవచ్చు.బాగా మందమైన ఫేస్ ప్యాక్ ని తయారుచేసుకొని మీ ముఖానికి బాగా రాసుకోండి. ఇరవై నిమిషాల పాటు అలానే ఉండండి.ఈ మాస్క్ ఏదైతే మీ ముఖం పై రాసుకుంటారో దానిని మీరు కడిగివేసే ముందు అది పూర్తిగా ఎండిపోవాల్సి ఉంది.పూర్తిగా అది ఎండిన తర్వాత నీటి తో శుభ్రంగా కడుక్కోండి. ఆ తర్వాత కొద్దిగా రోజ్ వాటర్ ని మీ ముఖం పై చిలకరించండి. ఈ దశలన్నింటిని చేయడం ద్వారా ఇంట్లో ఫేషియల్ చేసుకోవడం అనే ప్రక్రియను సఫలీకృతం చేయవచ్చు. ఇలా చేసిన తర్వాత 24 గంటల సమయం వేచి ఉండండి, ఆ తర్వాత ఫలితాన్ని మీరే చూస్తారు.

చిగుళ్ళ నుండి రక్తస్రావం అవుతుంటే తగ్గడానికి వెంటనే ఏం చేయాలి?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): రాత్రి మంచి నిద్ర తర్వాత ఉదయం మంచి మూడ్ తో నిద్రలేవాలి. కానీ ఉదయం నిద్రలేవగానే మన ముఖం పక్కకు తిప్పుకుని నేరుగా బాత్రూమ్ కు వెళ్ళి, టూత్ బ్రష్ చేస్తుంటాం.ఇది మనం రోజూ చేస్తున్న ఒక హైజీనిక్ దినచర్య. అయితే సడెన్ గా బ్రష్ చేస్తున్నప్పుడు చిగుళ్ళ నుండి రక్తస్రావాన్ని చూస్తే భయమేస్తుంది. నిజంగా చెప్పాలంటే చాలా మందికి ఓరల్ హెల్త్ గురించి చాలా మందికి తెలియదు. మన రోజూ బ్రష్ చేసి దంతక్షయం నుండి దంతాలను కాపాడుకుంటాము. మరి చిగుళ్ళ సంగతేంటి?ఇంట్లోనే కొన్ని ఓరల్ హైజీనిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఇన్ఫెక్షన్స్ పెరుగుతాయి. నోట్లో బ్యాక్టీరియా వల్ల చిగుళ్ళు వాపు, చిగుళ్ళ నుండి రక్తస్రావం జరుగుతుంది. చిగుళ్ళ వాపు నోట్లో దంతా మద్య పాచి కట్టడం ద్వారా ఏర్పడుతుంది. రెగ్యులర్ బ్రష్ తో దంతా మద్య పాచిని తొలగించకపోవడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరిగి, చిగుళ్ళు వాపు , రక్తస్రావం జరగుతుంది.బ్రష్ చేసుకునేటప్పుడు చిగుళ్ళ మధ్య నుండి రక్తం కారడం..నోరు బంక బంకగా జిగటగా తయారవడం..నోటి దుర్వాసన..చిగుళ్ళ వదులవడం ఇవన్నీ చిగుళ్ళ వ్యాధి లక్షణాలు. చిగుళ్ళవ్యాధిని ప్రాథమిక దశలోనే అంటే చిగుళ్ళ నుంచి రక్తస్రావం రావడం గమనించిన తక్షణమై దంత వైద్యుడిని సంప్రదించాలి. స్కేలింగ్ చేయిస్తే ఈ సమస్యను ప్రాథమిక దశలోనే నివారించవచ్చు. ఈ దశలో అలసత్వం వహిస్తే చిగుళ్ళు వదులయి పళ్ళ మధ్య సందులు రావడం..ఏదైనా ఆహారం తిన్నా ఆ పదార్థాలు పళ్ళ సందుల్లో ఇరుక్కుపోవడంతో సమస్య మరింత ఎక్కువ అవుతుంది. డాక్టర్ వద్దకు వెళితే కొన్ని యాంటీబయోటిక్స్ ను సూచిస్తారు. అయితే వీటి వల్ల నయం అవ్వడానికి కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటుంది.డాక్టర్ వద్దకు వెళ్ళడానికంటే ముందుగా కొన్ని హోం రెమెడీస్ ను ప్రయత్నిస్తే చిగుళ్ళు వాపు, చిగుళ్ళు నుండి రక్తస్రావంను నివారించుకోవచ్చు. కొంత వరకూ ఉపశమనం పొందవచ్చు.ఇక్కడ కొన్ని హోం రెమెడీస్ సూచించడం జరిగింది, ఇవి చిగుళ్ళ వాపు, మరియు రక్తస్రావం నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి.చిగుళ్ళు నుండి రక్తకారుతుంటే వెంటే తగ్గడానికి ఏం చేయాలి. 1) ఉప్పు నీళ్ళతో నోరు పుక్కిలించడం:ఉప్పు చాలా వరకూ న్యాచురల్ రెమెడీ. ఇది నోటి ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది. ఇది పవర్ ఫుల్ యాంటీ ఇన్ఫ్లమేటీర మరియు యాంటీ సెప్టిక్ గుణాలు కలది. ఇది బ్యాక్టీరియాను వెంటనే నాశనం చేస్తుంది. చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం , నొప్పిని

www.netidhatri.com

నిఖార్సయిన వార్తల నిజవారం

నేటిధాత్రి®

Webportal

You Tube

జర్నలిస్టులకు ఆహ్వానం

నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు

కట్టా రాఘవేంద్రరావు

సీఈవో-నేటిధాత్రి టీవీ

8297779999, 9908658888

నల్లబెల్లిలో కుండపోత వర్షం

- ఇళ్లలోకి భారీగా చేరిన నీరు సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులు.
- మెయిన్ రోడ్ పలు షాపులోకి వర్షపు నీరు చేరడంతో ఆస్తి నష్టం.
- డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమే ఇందుకు కారణం.

నల్లబెల్లి – నేటి ధాత్రి: మండలంలోని సోమవారం కుండపోత వర్షం కురవడంతో మండల కేంద్రంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమై చెరువులు సైతం తలపిస్తూ ఇండ్లలోకి వర్షపు నీరు భారీగా చేరాయి. బాదితుల ఇండ్లలోకి చేరడంతో ఆవన్నహాన్తం కోసం బాధితులు ఎదురుచూపులు చూస్తున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో సరైన డ్రైనేజీ లేక ఉన్న డ్రైనేజీ సైతం పూర్తిగా ఎప్పటికప్పుడు బాగు చేయకపోవడంతో వర్షపు నీరు బయటికి వెళ్లలేక ఇండ్లలోకి చేరడంతో నానా అవస్థలు పడుతున్నామని పలువురు ప్రజలు వాపోయారు. ప్రధాన రహదారిపై ఉన్న పలు దుకాణాలలోకి వర్షం నీరు భారీగా చేరడంతో పలు దుకాణాల్లో నిత్యవసర వస్తువులు నీటి పాలు కావడంతో ఆస్తి నష్టం జరిగిందని పలువురు షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే శాశ్వత పరిష్కారం చేసి మండల కేంద్రం ప్రజలను కాపాడి మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా: మెయిన్ రోడ్డులో గల డ్రైనేజీ గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది నాలా లపై అక్రమంగా ప్లాట్ ఫారం లు నిర్మించుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారని దానివలన మట్టి కూరుకుపోయి నీరు నిలిచి పోవడం జరుగుతుందని దానివలన సోమవారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు లో ఉన్న దుకాణాల లోపలికి నీరు చేరుట జరిగిందని తక్షణమే నాలా పై అక్రమ నిర్మాణాలు తొలగించి శాశ్వత పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు.

యాత్రలో పాల్గొన్న నాయకులు

దుగ్గొండి, నేటిధాత్రి : భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌తొమ్మిదవ రోజు వికారాబాద్ జిల్లాలు ప్రజా సంగ్రామ యాత్రలో చేపడుతున్న క్రమంలో దుగ్గొండి మండల భాజపా నాయకులు యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాదయాత్రకు సంఘీభావం తెలిపి పార్టీ అభివృద్ధికి తోడు ఉంటామని తెలిపినట్లు వరంగల్ జిల్లా దుగ్గొండి మండల నాయకులు , ఏ రుకొండ కరుణాకర్ గౌడ్, బానోతు రమేష్ నాయక్ లు తెలిపారు. పాదయాత్రలో వారితో పాటు బిజెపి నాయకులు బొమ్మగాని రమేష్, సుధాకర్, పొగాకు దేవేందర్, శ్రీను, రాజేందర్, శివ కుమార్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

నేటిధాత్రి కమలాపూర్(హన్మకొండ) మండలం మాదన్నపేట గ్రామంలో సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రూ.70.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడంజరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వములో తెరాస ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తునదన్నరు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా అమలులో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలుచేస్తున్న ఘనత కేసీఆర్ గారిది అనిగ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని భావించి పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టి గ్రామాలను అభివృద్ధిలో అగ్రభాగాన కేసీఆర్ గారు నిలిపారు. దానిలో బాగంగాగత 70 సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని ఏడేండ్లలో చేసిన చూపిన ఘనత తెరాస ప్రభుత్వానిది అంటూ7 ఏండ్ల పాలనలో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ కు దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తు ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచారనీ కొనియాడారు. వర్షం కురుస్తున్న ప్పటికి తన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కాటారం,నేటిధాత్రి : గోదావరి అర్బన్ బ్యాంకు కాటారం శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. సోమవారం గోదావరి బ్యాంక్ ఉపాధ్యాయులు జనగామ కరుణాకర్ రావు, గండూ రాజబాపు గారు, అంబాలా వెంకట రమణ, పోటు తిరుపతి తదితరులు శాలువతో సత్కరించారు. జరిగింది. ఈ సందర్భం గా ఉపాధ్యాయులు జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయలను గౌరవించడం చాలా సంతోషం గా ఉన్నదని అన్నారు. . అదే విధంగా గోదావరి అర్బన్ బ్యాంకు వారు ఇస్తున్న సేవలను చాల బాగున్నాయ అని, ఈ సేవలని ప్రజలందరూ వినియోగించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంకు మేనేజర్ గూడ లవుడు, ఆఫీసర్స్ గోళ్ల శ్రీనివాస్, చల్ల నరేష్,తట్ట సురేష్ లు పాల్గొన్నారు

బయ్యారం టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం,నేటిధాత్రి: తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన ఆదేశాల మేరకు పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని నియోజకవర్గ తెరాస ఇంచార్జి పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ సూచన మేరకు సోమవారం కాటారం మండలం బయ్యారం గ్రామ కమిటీని మండల అడహాక్ కమిటీ సభ్యులు డోలి అర్జయ్య, తోట జనార్దన్, భూపెల్లి రాజు, నాయిని శ్రీనివాస్, నరివేద్ది శ్రీనివాస్, జోడు శ్రీనివాస్, గాలి నడవలి, కొండ రాము ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. బయ్యారం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మాదాసు మొండయ్య,ఉపాధ్యక్షులు కనుకం సమ్మయ్య, కార్యదర్శి పసుల గట్టయ్య, సంయుక్త కార్యదర్శి జంబుల బాపు, కోశాధికారి పసుల నరేష్,, కార్యవర్గ సభ్యులుగా ఇనుగాల సుమన్, పొలం రాజబాపు, చినాల వంశీ, పసుల మొండయ్య, పొలం వెంకన్న, పసుల రాజేందర్ లను నియమించారు. సోషల్ మీడియా ఇంచార్జీగా జాగిరి నరేష్ గౌడ్ అడహక్ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించి పేదలకు పంచాలి

- మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు

హసన్ పర్తి నేటిధాత్రి కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, రాష్ట్రప్రభుత్వ హామీల అమలు చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడి, రక్షణ కల్పించి పేద ప్రజలకు పంచాలని, అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ బండి నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్రోలియం ఉత్పత్తుల పై కేంద్రం విధించిన ఎక్సైజ్ డ్యూటీలో సర్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి. ఉత్పత్తి వ్యయం లో 50% మిగులు ఉండేలా మద్దతు ధరకు అమ్ముకునే హక్కు కల్పిస్తూ చట్టం తేవాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో రెండు వందల పనిదినాలు గ్యారంటీ చేయాలని ఉపాది హామి పట్టణాలకు వర్తింపజేయాలని ఇన్ కమ్ టాక్స్ పరిధిలో లేని ప్రతి కుటుంబానికి నెలకు రూపాయలు7,500 నగదు అందించాలని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా వైద్య రంగాల్లో దందాను అరికట్టడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు, చార్జీలు కేటాయించాలి ఉల్లంఘించిన సంస్థల అనుమతులను రద్దు చేయాలని హసన్ పర్తి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కలిసి భూములను కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించి పేదలకు పంచాలని, అరవపల్లి గ్రామం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, గబ్బెట సతీష్, మంద చందర్, గోల్కొండ కుమార్, రమేష్, కుమార్, జన్ను సారమ్మా, ఉపేంద్ర, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు

బృహత్ పల్లె ప్రకృతి వనం సందర్శన

- మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ

చిట్యాల, నేటిదాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని ఒడితలగ్రామంలో సోమవారం రోజున మండల స్పెషల్ ఆఫీసర్ సైలజ బృహత్ పల్లె ప్రకృతి వనం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాల పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు అలాగే డంపింగ్ యార్డ్ ప్లాంటేషన్ తదితర పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య ఏపీవో అలీమ్ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామ సర్పంచి టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు కేజీబీవి విద్యార్థినిలు

వేలేరు: నేటి ధాత్రి ఈనెల 25 నుండి పంజాబ్ లో జరిగే జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు వేలేరు కేజీబీవి విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.స్రవంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ తరుపున పాల్గొనబోయే క్రీడాకారులకు మెదక్ జిల్లాలో నిర్వహించిన ఎంపిక పోటీలలో వరంగల్ జిల్లా జట్టు నుండి వేలేరు కేజీబీవి విద్యార్థినులు ఎస్. ఆశ్రీత, బి. హర్షిత ఉత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రం నుండి వెళ్లే జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు కిరణ్మయి, పాఠశాల సిబ్బంది ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు లింగునాయక్

శాయంపేట, నేటిధాత్రి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని సదుపాయాలతో నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన. అధ్యాపకులచే బోధింపబడుతుందని అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగునాయక్ అన్నారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరినిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాలోతు లింగునాయక్ సోమవారం పాఠశాలను సందర్శించి వసతులను మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లను పరిశీలించారు, పరిశుభ్రత కోవిడ్ 19 తీవ్రత నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి తప్పక మాస్క్ ధరించాలని, ప్రతి విద్యార్థి మధ్య కనీసం ఆరు ఫీట్ల దూరాన్ని పాటించాలని, తరుచుగా చేతులను శుభ్రరం చేసుకోవడం, శానిటేషన్ చేపట్టాలనిపలు సూచనలు సలహాలు చేశారు. పాఠశాలల్లో 57 మంది విద్యార్థులు ఉండగా 37 మంది హాజరు కాగా మరో 20 మంది విద్యార్థి హాజరుకాకపోవడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సతీష్ ఉపాధ్యాయబృందంతో చర్చించారు. ప్రస్తుతం కోవిడ్19 కు తక్షణ అవసరాలు బెంచీలు, క్రీడా సామాగ్రీ, పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, పాఠశాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని కలిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలు

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిదాత్రి :వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కుమారుడు, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరూరి విశాల్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆరూరి యువసేన నాయకులు , 56వ డివిజన్ నాయకులు గూగులోతు కళ్యాణ్ నాయక్, తుమ్మ రాజు, గడిపి జీవన్, బిజిలీ రాజా ,తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేదలకు డబల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వాలి

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిదాత్రి: ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆపిఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసుల రవికుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్నేహలత అన్నారు. సోమవారం హన్మకొండ కలెక్టరేట్ లో డిఆర్వో వాసు చంద్ర కు వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్నేహలత మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దళిత బంధుతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను వెంటనే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీలత ,హనుమకొండ జిల్లా కార్యదర్శి శనిగరం అనిత, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంగళపల్లి శంకర్, ములుగు జిల్లా అధ్యక్షులు రమేష్, రాజు ,సునీల్ ,రఘు, శ్యామ్ సుందర్ , సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం వాక్సినేషన్ పూర్తి

శేరిలింగంపల్లి,నేటిధాత్రి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో వంద శాతం వాక్సినేషన్ పూర్తి కావడంతో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంసాపత్రాన్ని నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ కి అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా మహమ్మారిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ వాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గచ్చిబౌలి డివిజన్ ప్రతి కాలనీలో వంద శాతం వాక్సినేషన్ పూర్తయ్యేలా ప్రజలు ముందుకు రావాలన్నారు. కరోనా తగ్గుముఖం పడుతున్నప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరోనా కట్టడే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. గచ్చిబౌలి డివిజన్ వ్యాప్తంగా పలుచోట్ల మొబైల్ వ్యాక్సిన్ కేంద్రాలను పరిసిలించి పర్యవేక్షించారు. ప్రత్యేక శ్రద్ధాతో అందరికి వ్యాక్సిన్ అందేలా కృషి చేస్తున్నామని తెలియ చేశారు. దగ్గరలో ఉన్న వాక్సిన్ కేంద్రాల వద్దకు వెళ్లి కోవిడ్ టీకా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ , గుల్మొహర్ పార్క్ కాలనీ,ప్రెసిడెంట్ ఖాసిం , వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు , జనరల్ సెక్రటరీ నిరజన్ రెడ్డి , అడ్వైసర్ జై రాజ్ సింగ్ , గోపనపల్లి వడెర సంఘం ప్రెసిడెంట్ అలకుంట శ్రీరామ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ,రాయుడు, బట్టు కుమార్, కమర్ పాష, వెంకటేశ్వర్లు, దాస్, ప్రకాష్, జీహెచ్ఎంసీ ఎస్ ఆర్ పీ భారత్,జి.హెచ్.ఎం.సి శానిటేషన్ సూపర్వైజర్ రాఘు , తదితరులు పాల్గొన్నారు.

కొడుకుతో కలసి భర్తను హతమార్చిన భార్య

సుబేదారి హనుమకొండ జిల్లా నేటిదాత్రి: సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన వృద్ధుడి హత్య కేసులోని నిందితులు మృతుడి భార్యతో పాటు అతని చిన్న కుమారుడిని సంగెం పోలీసులు సోమవారం అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు హంస నుగుణ (మృతుడి భార్య), వయస్సు 53, తీగరాజువల్లి గ్రామం, సంగెం మండలం,వరంగల్. హంస అశోక్ (మృతుడి చిన్నకుమారుడు), వయస్సు 34, గ్రామం తీగరాజుపల్లి, సంగెం, వరంగల్. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి కె. వెంకటలక్ష్మి వివరాలను వెల్లడిస్తూ మృతుడు హంస సంపత్ నలబై సంవత్సరాల క్రితం నిందితురాలు సుగుణ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు సురేందర్ తహసీల్దార్ కార్యాలయములో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ నర్సంపేట పట్టణంలో భార్య పిల్లలతో నివాసం వుంటున్నాడు. నిందితుడు రెండవ కొడుకు హంస అశోక్ వ్యవసాయం చేసుకుంటూ తీగరాజుపల్లి గ్రామంలోనే నివాసం వుంటున్నాడు. మృతుడు సంపత్ తన భార్యతో కల్సి తన సొంత ఇంటిలో నివాసం వుంటూ వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. మృతుడు పది రోజులకు ఒకమారు వ్యవసాయం చేయకుండా తాను వరంగల్ నగరంలో లాడ్లో పనిచేసిన సమయంలో పరిచయం అయిన స్త్రీలతో అక్రమ సంబంధాన్ని కొనసాగించేవాడు. ఇదే సమయంలో మృతుడు సంపథ్ కు తన తమ్ముడు చలపతితో భూమి విషయంలో గోడవలు వున్నాయి. గత ఐదు రోజుల క్రితం మృతుడు మరోసారి ఎలాంటి పనిచేయకుండా వరంగల్ నగరంలో పరాయిల స్త్రీలతో తిగుతూ జల్సాలు చేసి గత రెండు రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చిన మృతుడుతో రాత్రి భార్య తీవ్ర స్తాయిలో గోడవ పడటంతో పాటు నువ్వు ఎందుకు బ్రతుకుతున్నావు, ఎక్కడికైనా పోయిచావు, నిన్ను చూడటానికి కూడా నేను రాను అని మృతుడి భార్య తన మనుమడిని తీసుకోని గదిలో పడుకుంది. ఈ నెల 3వతేదిన తెల్లవారుజామున అందాజ మూడున్నర గంటల సమయంలో కాలకృత్యాల కోసం నిద్రనుండి తెలిచి మృతుడి భార్య ఇంటి భయటికి వెళ్ళగా ఇంటి వరండాలో మృతుడు అపస్మారక స్థితిలో వున్న తన భర్తను చూడటంతో పాటు భర్త ప్రక్కనే పురుగుల మందు డబ్బా పడివుండటంతో పాటు భర్తవద్ద పురుగు మందు వాసన రావడంతో ఖంగుతిన్న నిందితురాలు తన చిన్న కుమారుడి ఇంటి వెళ్ళి జరిగిన సంఘటన వివరించడంతో తండ్రి వద్దకు వచ్చిన నిందితుడైన చిన్న కుమారుడు అశోక్ తన తండ్రి చనిపోతే తన తల్లిమీదకు వస్తుందనే అనుమానంతో మృతుడు భార్య,చిన్న కుమారుడు తన తండ్రిని చంపి ఆ నేరాన్ని భూమి విషయంలో గోడవలు వున్న తన బాబాయి మీదకు వస్తుందనే ఆలోచనతో నిందితులైన తల్లి కొడుకులు ఇద్దరు అపస్మారక స్థితిలో వున్న తండ్రిని నిందితుడు అశోక్ తీసుకవచ్చి మృతుడు ఇంటిలో అవరణలోని చింత చెట్టుకు మృతుడి ఒంటిమీద వున్న లుంగీని రెండుగా చింపి దానితోనే చేతులు, కాళ్ళను కట్టివేసి మృతుడి సంపత్ అరవకుండా ఉండేందుకు గాను నోట్లో బట్టను వుంచి ఇంటిలో వున్న ఆరటి పండ్లను కోసే కత్తి తీసుకోని మృతుడి గొంతులో బలంగా దింపడంతో మృతుడు అక్కడిక్కడే మృతిచెందాడు. తన తండ్రి మృతిచెందినట్లుగా నిర్ధారించుకోని మృతుడి ఒంటిమీద వున్న బనియన్ మార్చి నిందితులైన తల్లి కొడుకులు ఎవరి ఇండ్లలో వారు వెళ్ళి నిద్రించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసుకున్న సంగెం పోలీసులు మామూనూర్ ఎసిపి నరేష్ కుమార్ పర్యవేక్షణలో పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ మరియు సంగెం ఎస్.ఐ .భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి మృతుడు సంపథ్ కు హత్యకు పాల్పడిన భార్య సుగుణ మరియు చిన్న కొడుకు పోలీసులు ఈ రోజు ఉదయం అరెస్టు చేసారు. నిందితులను గుర్తించి అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎసిపి నరేష్ కుమార్, పర్వితగిరి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్, సంగెం ఎస్.ఐ .భాస్కర్ రెడ్డి ,ఎస్.ఐ భరత్, నవీన్ కుమార్, ట్రైనీ ఎస్.ఐ. మరియు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి అభినందించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Pri- ted at S.V. Offset Pri- ters, H.No. 7-1-133/3, Opp.New Bus Sta- d, Laxmipuram,Ha- amko- da, Wara- galUrba- 506001. Tela- ga- a State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Sta- d, Laxmipuram, Ha- amko- da, Wara- gal Urba- -506001. Tela- ga- a State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : - etidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999